ఉద్యోగులకు 'ముఖ' హాజరు

- నేటి నుంచి జిల్లా కార్యాలయాల ఉద్యోగులకు అమలు
- రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల హాజరు కోసం తీసుకొచ్చిన ఫేస్ రికగ్నైజేషన్ యాప్ ఉపాధ్యాయులను ముప్పతిప్పలు పెట్టగా అదే యాప్ ద్వారా ఉద్యోగుల హాజరును నమోదు చేయనున్నారు. సోమవారం నుంచి జిల్లా కార్యాలయాల ఉద్యోగులకు ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది..

ఉద్యోగులు తమ ఫోన్‌లలోనే ఫేస్ రికగ్నైజేషన్ యాప్ ద్వారా రోజు వారీ హాజరు నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సోమవారం నుంచి జిల్లా కార్యాలయాల ఉద్యోగులకు ఈ విధానాన్ని అమలు చేయనున్నాఉ. ఆగస్టు 16 నుండి ఉపాధ్యాయులకు ఈ విధానాన్ని మొదలు పెట్టారు. సర్వర్ మొరాయిస్తుండడంతో ఉపాధ్యాయులు సెల్ ఫోన్‌తో కుస్తీ పడ్డారు. మారుమూల ప్రాంతాల్లో నెట్ కవరేజ్ లేకపోవడంతో యాప్ ఓపెన్ కాకపోవడం, సర్వర్లు పని చేయకపోవడంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉపాధ్యాయులు ఉదయం 8 నుండి 9 గంటలలోపు యాప్ ఓపెన్ చేసి ముఖహాజరు వేయాలి. ముఖం యాప్‌లో కనపడాలి లేకుంటే హాజరు లేనట్టే. ప్రభుత్వం కేటాయించిన సమయం దాటితే ఆరోజు సెలువు పెట్టుకోవాల్సి వస్తుంది. లేకుంటే గైర్హాజర్ కిందకు వస్తారు. కాబట్టి ఎలాగైనా యాప్‌లో హాజరు వేసుకోవాలని ఉపాధ్యాయులు విశ్వ ప్రయత్నాలు ఇప్పటికీ చేస్తున్నారు. ఇప్పుడు ఈ విధానాన్ని ఉద్యోగులకు అమలు చేయనుండటంతో వారికి కూడా ఇబ్బందులు తప్పేలా లేవు. ఉమ్మడి జిల్లాలో 45 వేల మంది ఉద్యోగులు ఉన్నారు. వారిలో దాదాపు 5 వేల మంది కర్నూలు, నంద్యాల జిల్లా కేంద్రాల్లో పని చేస్తున్నారు. వారందరూ తమ ఫోన్లలో ఫేస్ రికగ్నైజేషన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని సోమవారం నుంచి ఆ యాప్ ద్వారా హాజరువేయాల్సి ఉంది. ఉపాధ్యాయులు అటెండెన్స్ వేయడానికి తమ సెల్ ఫోన్‌లు పట్టుకొని నెట్ కోసం అటు ఇటు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు ఉద్యోగులకు కూడా అవే కష్టాలు తలెత్తే పరిస్థితి ఉందని ఉద్యోగులు నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి.

పెండింగ్ కేసుల పరిష్కారంలో

జిల్లా ప్రథమ స్థానం

- డిజిపి ఆదేశాలతో పోలీసులకు మంచి శిక్షణ ఇచ్చాం
- సత్వర న్యాయమేళా కౌన్సిలింగ్‌కు పిలుపు - జిల్లా ఎస్‌పి సిద్ధార్థ కౌశల్

వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి సిద్ధార్థ కౌశల్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా పెండింగ్ కేసుల పరిష్కారంలో ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర డిజిపి కసిరెడ్డి వెంకట రాజేంద్రనాథ్ రెడ్డి పెండింగ్ కేసుల గురించి జరిపిన సమావేశం లో కఠినమైన ఆదేశాలు, దిశా నిర్దేశాలు చేశారని పేర్కొన్నారు. ఈ విషయం పై జిల్లా ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ పెండింగ్ కేసుల పై ప్రత్యేక చొరవ తీసుకున్నా రన్నారు. ప్రధాన కారణం పోలీసు అధికారులను దర్యాప్తు అధికారులుగా, కానిస్టేబుళ్ళను సిసిటిఎన్ఎస్ లో వృతి నైపుణ్యంలో మంచి శిక్షణ ఇవ్వడంతోనే అత్యధిక సంఖ్యలో పెండింగ్ కేసుల పరిష్కరించా మన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారంలో చివరి స్థానంలో ఉన్న కర్నూలు జిల్లాను మొదటి స్థానం కు తీసుకువచ్చామన్నారు. పోలీసు స్టేషన్ లలో సత్వర న్యాయమేళా కౌన్సిలింగ్ నిర్వహించి లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన న్యాయం పొందాలని పిలుపుని చ్చామన్నారు. ప్రజలకు సత్వర న్యాయం కోసం 5 నెలల కాలవ్యవధిలో 271 మంది హెడ్ కానిస్టే బుల్స్, ఎఎస్ఐలు జూనియర్ ఇన్విస్టిగేషన్ దర్యాప్తు అధికారులుగా తీర్చిదిద్దామన్నారు. వారితో పాటు 270 మంది పోలీసు కానిస్టేబుళ్ళకు సిసిటిఎన్ ఎస్‌లో వృత్తి పరమైన సాంకేతిక నైపుణ్యతలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. లోక్ అదాలత్‌లలో జిల్లాలో పెండింగ్, ట్రయల్ దశలో ఉన్న కేసులు , ప్రత్యేక, స్థానిక చట్టాలకు సంబంధించిన కేసులను ముందు నుంచే అన్ని పోలీస్ స్టేషన్ల పోలీసు అధికారులను అప్రమత్తం చేసి కేసుల పరిష్కారానికి కృషి చేశామన్నారు. డిజిపి దిశా , నిర్దేశాలే భారీ సంఖ్యలో ఉన్న పెండింగ్ కేసులు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుని అందరూ ఒక టీం వర్క్‌తో మంచిగా కృషి చేయడం వల్లనే కర్నూలు జిల్లా రాష్ట్రంలోనే టాపర్‌గా నిలిచిందని జిల్లా ఎస్‌పి పోలీసు అధికారులుకు , సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ 2023 సంవత్సరంలో ఇదే స్ఫూర్తితో పని చేయాల న్నారు. ఎప్పకప్పుడు కేసులు పరిష్కారం చేయాల న్నారు. దర్యాప్తు లపై శిక్షణ పొందిన ప్రతి ఒక్కరూ కేసుల దర్యాప్తులు పూర్తి చేయాలన్నారు. డిజిపి ఆదేశాల వల్లనే ఈ ఫలితం సాధ్యం అయిందని జిల్లా ఎస్‌పి తెలిపారు.

జిల్లా అభివద్ధిలో భాగస్వామ్యం కావాలి

జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు

ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ పి. కోటేశ్వర రావు

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జెసి రామసుందర్ రెడ్డి, ప్రజాశక్తి సిబ్బంది

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ బి.కోటేశ్వరరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. 2023 నూతన సంవత్సర వేడుకలను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పలువురు అధికారులు ప్రజాసంఘాల నాయకులు, ఉద్యోగులు సిబ్బంది కలిసి శు భాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా వెనుకబడిన ప్రాంతంగా కాకుండా అభివృద్ధిలో ముందుకు వెళ్లేలా ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలన్నారు. అన్ని రంగాల్లో ముందంజలో ఉండేలా ఈ ఏడాది తీసుకున్న లక్ష్యాలను పూర్తి చేసేందుకు సంసిద్ధం కావాలని కోరారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో జాయింట్ కలెక్టర్ రామసుందర్‌రెడ్డి, డిఆర్ఒ నాగేశ్వరరావు, డ్వామా డిఆర్‌డిఎ పిడిలు అమర్నాథ్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, సిపిఒ అప్పలకొండ, డిఇఒ వెంకట రంగారెడ్డి ఎస్ఎస్ఎ అడిషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వేణుగోపాల్ , వికలాంగులశాఖ విజయతోపాటు జిల్లాపౌర సంబంధాల అధికారి జయమ్మ తదితరులు ఉన్నారు.

జెసి క్యాంపు కార్యాలయంలో : జిల్లా జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రామసుందర్ రెడ్డికి పలువురు ఉన్నతాధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో కూడా ఈ వేడుకలు నిర్వహించారు. **కెఎంసిలో .. కర్నూల్ కార్పొరేషన్ :** నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ఎ. భార్గవ్ తేజకు సిబ్బంది, పలువురు శు భాకాక్షలు తెలిపారు. **ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో :** ఎపిడబ్ల్యుజెఎఫ్ కర్నూలు నగర కమిటీ ఆధ్వర్యంలో నగర అధ్యక్షులు శివ కుమార్ అధ్యక్షతన జిల్లా ఉపాధ్యక్షుడు బసప్ప కేక్ కట్ చేసే అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, జిల్లా నాయకులు చంద్రమోహన్, నగర ఉపాధ్యక్షుడు రమేష్, నగరసహాయ కార్యదర్శి శ్రీరాములు, నగరనాయకులు గంగాధర్ పాల్గొన్నారు.

ఉదారతను చాటుకున్న ఆ నలుగురు

సొంత డబ్బుల తో ఉచిత వైద్యం అందించిన డాక్టర్లు - రూ రెండు లక్షల పైగా మందులకు ఖర్చు

ఉచిత వైద్యం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -వెల్దుర్తి

పుట్టిన ఊరికి ఏదైనా చేయాలనే సంకల్పంతో ఆ నలుగురు డాక్టర్లు సొంత డబ్బులు వెచ్చించి పేదలకు ఉచిత వైద్యాన్ని అందించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వివరాల్లోకెళితే రెడ్డిపోగు చంద్రశేఖర్ ఎమ్మిగనూరు గవర్నమెంట్ హాస్పిటల్, క్రిష్ణ ఎర్రగడ్డ హాస్పిటల్ హైదరాబాద్ , మద్దమ్మ కడప గవర్నమెంట్ హాస్పిటల్, జాన్‌పాల్ గవర్నమెంట్ హాస్పిటల్ ఎర్రగడ్డ లో వైద్యులుగా పనిచేస్తున్నారు. సొంత గ్రామమైన కలగొట్లకు తమవంతుగా సహాయ సహకారాలు అందించాలని సంకల్పించి ఆ నలుగురు డాక్టర్లు తమ సొంత డబ్బులను (రూ.సుమారుగా రెండు లక్షల పైన) వెచ్చించి గ్రామ ప్రజలకు వైద్యాన్ని అందించారు. వీరి పెద్ద మనసుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో రోగులు హాజరయ్యారు. మండల పరిధిలోని కలగొట్ల గ్రామంలో ఆదివారం సాయంత్రం ఉచిత వైద్య శిబిరం సర్పంచ్ మద్దిలేటి పర్యవేక్షణలో నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రంగస్వామి (వెల్దుర్తి గవర్నమెంట్ హాస్పిటల్) , డాక్టర్ బాబులు వైద్య శిబిరంలో పాల్గొని వైద్యం అందించారు.

ఎమ్మెల్యేలకు పలువురు నూతన సంవత్సరం శుభాకాంక్షలు

ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సిఇఒ రమణ, అధికారులు

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్‌కు నగరంలోని పలువురు వైసిపి, ప్రజా సంఘాల నాయకులు, అధికారులు రాయలసీమ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే కార్యాలయం లో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యేకు పూలబొకేలతో, కేక్‌లతో, బుక్స్, గజమాలతో ప్రభుత్వ అధికారులు పోలీస్ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, హౌసింగ్ కార్పొరేషన్ సిబ్బంది, , అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నగర కార్పొరేటర్లు, నాయకులు, పత్రికల సిబ్బంది తదితర శాఖల సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాశక్తి ప్రత్యేక క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ప్రజాశక్తి సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు.

ఎమ్మెల్యే కాటసాని ఇంటి వద్ద : కర్నూలు హాస్పిటల్ : పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి నూతన సంవత్సరం 2023 వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. కర్నూలు, నంద్యాల జిల్లాల ప్రజలకు నూతన సంవత్సర 2023 శుభాకాంక్షలు తెలిపారు. 2023 నూతన సంవత్సరం పురస్కరించుకుని పాణ్యం నియోజకవర్గ పరిధి వైసిపి నాయకులు, కార్యకర్తలు, కాటసాని అభిమానులు, కార్పొరేటర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు డైరెక్టర్లు, చైర్మన్లు, పలువురు అధికారులు కాటసాని రాంభూపాల్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. **ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానం : తుగ్గలి** : పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవికి నూతన సంవత్సర శుభాకాంక్షలు సందర్భంగా తుగ్గలి మండలం ముక్కెళ్ళ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు గిడ్డయ్య, రంగడుతో పాటు కొంతమంది వైసిపి నాయకులు ఆదివారం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి మండలంలో వివిధ అభివద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు అండగా ఉన్నారన్నారు. వివిధ సంక్షేమ పథకాలుప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందే విధంగా చొరవ తీసుకోవడం హర్షించదగ్గ విషయమ న్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాటసానితో అభిమానుల సందడి

ఎమ్మెల్యే శ్రీదేవికి గజమాలతో సన్మానం

జిల్లాలో 80శాతం పెన్షన్లు పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ దాదాపుగా 80 శాతం పంపిణీ పూర్తయిందని అధికారులు ప్రకటించారు. ఇందులో 2,40,357 పెన్షన్లకు గాను 1,93,525 పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. కర్నూలు మండలంలోని పసుపుల గ్రామంలో పెన్షన్ల పంపిణీ ప్రక్రియను డిఆర్‌డిఎ పిడి వెంకటసుబ్బయ్య, అడిషనల్ పిడి షరీఫ్ పర్యవేక్షించారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్/ హాస్పిటల్

కేట్ కట్ చేస్తున్న సుధాకర్‌బాబు

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. డిసిసి అధ్యక్షుడు సుధాకర్‌బాబు కేక్ కట్ చేసి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు పలువురు నాయకులు, కార్యర్తలు పెద్దఎత్తున హాజరయి శుభాకాంక్షలు తెలిపారు.

కల్లూరు కాంగ్రెస్ కార్యాలయంలో : నంద్యాల పార్లమెంటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జె.లక్ష్మీ నరసింహ యాదవ్‌ను కల్లూరు మండల కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. పార్టీ నేతలు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. డోన్ , పాణ్యం, అల్లగడ్డ, నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం, నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు లక్ష్మీనరసింహ యాదవ్‌కు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

లక్ష్మీనరసింహయాదవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యకర్తలు

గౌరు వెంకటరెడ్డి నివాసంలో

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డిలను ఆ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పలువురు అధికారులు కలిసి నూతన సంవత్సర 2023 శుభా కాంక్షలు తెలిపారు. పలువురు అధికారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి కేక్‌కట్ చేశారు. శాలువ పూలమాలలు వేసి సత్కరించారు. పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు గడివేముల ఓర్వకల్లు పాణ్యం మండలాల తోపాటు నంది కొ ట్కూరు నియోజవర్గ పార్టీ కార్యకర్తలు నాయ కులు పాల్గొన్నారు.

గౌరు దంపతులకు గజమాలతో శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

పోరాటాల సంవత్సరం కావాలి : సిపిఎం

ప్రభాకర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నూతన సంవత్సరం 2023 ప్రజా సమస్యలు పరిష్కారానికి జరిగే పోరాటాల సంవత్సరం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె ప్రభాకరరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, రాష్ట్ర కమిటీ సభ్యులు పి. నిర్మల, జిల్లా నాయకులు ఎండి.అంజిబాబు అన్నారు. 2023 నూతన సంవత్సరం సందర్భంగా వివిధ ప్రజా సంఘాలు ,యూనియన్ల నాయకులు నాయ కత్వానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చిన్నవ్యాపరస్తుల సంఘ నాయకులు మహమ్మద్ రఫీ ,గోపాల్ ,మార్కెట్ యార్డ్ హమాలీ యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు ,రామకీష్ణ ,భీసన్న ,కార్బైడ్ ఫ్యాక్టరీ యూనియన్ నాయకులు భాస్కరరెడ్డి, లక్ష్మన్న అదిషేశన్న , వేర్హౌస్ హమాలీ యూనియన్ నాయకులు విజయుడు, ఓబులేసు, మల్లి, సీతారామనగర్ యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు, మౌలాలి, సంతోష్ నగర హమాలీ యూనియన్ నాయకులు సంజన్న, అర్ టి సి స్వీపర్స్ యూనియన్ నాయకులు దేవరాజ్ తదితర నాయకులు వారి యూనియన్ కార్యకర్తలు నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు ప్రజలను ,కార్మికులను మరింత కష్టాల పాలు చేసే విధంగా ఉన్నాయని అన్నారు. రాబోయే కాలంలో విద్య అందనిద్రాక్షలా మారే ప్రమాదం వుందని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకు పెరిగి పోతున్నాయి. కొనుగోలు శక్తి తగ్గి ప్రజలుఇబ్బందులు పడుతుంటే పాలకులు మాత్రం పెట్టుబడి దారులకు అనుకూల మైన విధానాలు అవలబిస్తున్నారని అన్నారు. అందుకే కొత్త సంవత్సరం ప్రజల సమస్యలకు పరిష్కారానికి పోరాట సంవత్సరం కావాలని కోరారు.

పి నిర్మలకు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యకర్తలు

గౌస్‌దేశాయికి శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

ప్రజాశక్తి ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్: ప్రజాశక్తి ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజాశక్తి ఎడిషన్ మేనేజర్ నరసింహ, ఎడిషన్ ఇంచార్జ్ పి.చంద్రయ్య, ఎడివిటి ఇంచార్జ్ రాజు, కర్నూల్ డివిజన్ ఇంచార్జ్ ఎల్లాగువేరా, విలేకరులు మునిస్వామి, యూసఫ్ ఖాన్, చంద్రమోహన్, ఎగ్జిక్యూటివ్ లు నవీన్ హరిలు పలువురుని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ రామసుందర్ రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే ఎం.ఎ.హాఫీజ్‌ఖాన్, కర్నూలు నగర మేయర్ బివై.రామయ్య , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శమంతకమణి కుటుంబసభ్యులకు కర్నూలు కార్పొరేషన్ కమిషనర్ భార్గవ తేజాలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

వారితో ప్రజాశక్తి క్యాలెండర్ తో పాటు డైరీలను ఆవిష్కరించారు. అధికారులకు , ప్రజాప్రతినిధులకు క్యాలెండ్, డైరీని అందజేశారు.

ప్రజాశక్తి క్యాలెండర్‌ను , డైరీని ఆవిష్కరిస్తున్న నగరూరు శమంతకమణి కుబుంబసభ్యులు - కాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున కలెక్టర్ పి.కోటేశ్వరావు ప్రజాశక్తి సిబ్బంది

పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, షాషావలి

అవ్వ తాతలకు జగనన్న సర్కార్ తోడు

ఎమ్మెల్యే ఎంఎ హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

అవ్వ తాతలకు జగనన్న సర్కార్ తోడుగా నిలుస్తూ వారి ఆనందాలకు, ఆత్మీయతలకు చిరునామా జగనన్న పాలన నిలుస్తోందని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ హాఫీజ్ ఖాన్ అన్నారు. నూతన సంవత్సరం శు భాకాంక్షలు తెలుపారు. నవరత్నాల్లో ఇచ్చిన హామీ పరంగా రూ. 2750 పెన్షన్‌ను ఆయన ఒకటవ వార్డులోని ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు జగనన్న పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ నవరత్నాలలో ఇచ్చిన హామీ ప్రకారం సంవత్సరానికి రూ.250 పెంచుకుంటూ పోతూ నేడు 2023 జనవరి నెలలో 1తేదీ ఉదయాన్నే రూ. 2750 చొప్పున వాలెంటర్లతో కలిసి అవ్వ తాతలకు, పెన్షన్ లబ్ధిదారులకు అందజేశారు. అవ్వ తాతలు, పెన్షన్ లబ్ధిదారులు ఎమ్మెల్యే ను కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ కార్పొరేటర్ షేక్షావలి, మహేష్, కేదార్నాథ్ నాయకులు సచివాలయం కన్వీనర్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

తైలం డబ్బా గొంతులో ఇరుక్కొని పదినెలల బాలుడు మృతి

ప్రజాశక్తి- సి బెళగల్

మండలంలోనీ చింతమాను పల్లెలో దళితవాడకు చెందిన నల్లన్న సువర్ణమ్మల ఏకైక కుమారుడు ప్రదీప్ (10 నెలలు) గొంతులో తైలం డబ్బా ఇరుక్కొని ఆదివారం మృతిచెందాడు. ఆదివారం నూతన సంవత్సరం కావడంతో తల్లిదండ్రులు, వచ్చిన బంధువులు సందడిలో ఉండగా బాలుడు తైలం డబ్బతో ఆడుకుంటూ మింగేశాడు. ఇది గమనించి తీసేలోపు గొంతులో ఇరుక్కొని శ్వాస ఆడక బాలుడు అపస్మారక స్థితిలోకి జారుకున్నాడు. హుటాహుటిన సి.బెళగల్ లోని ప్రైవేట్ ఆసుపత్రిని ఆశ్రయించగా అప్పటికే మృతిచెందాడు .ఆ దంపతులకు పెళ్లయి 20 ఏళ్లకు కలిగిన సంతానం కావడంతో బాలుని మృతితో తల్లిదండ్రులు, కుటుంబీకులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

సుజాతమ్మ సమక్షంలో టిడిపిలోకి చేరిన వైసిపి కార్యకర్తలు

వైసిపి నుండి 20 కుటుంబాలు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి- దేవనకొండ

మండల పరిధిలోని గుండ్లకొండ గ్రామపంచాయతీ మజారా గ్రామమైన తువదొడ్డికి చెందిన 20 కుటుంబాల వైకాపా కార్యకర్తలు ఆదివారం టిడిపి నాయకులు రాందాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలూరు టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో గ్రామాల్లో ఎలాంటి అభివద్ధి పనులు జరగడం లేదని టిడిపి అధినేత చంద్రబాబు తోనే సాధ్యమని తెలుసుకొని స్వచ్ఛందంగా టిడిపి పార్టీలోకి చేరారు అన్నారు. మండల టిడిపి కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్ కోట్ల సుజాతమ్మకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ టిడిపి పార్టీలోకి చేర్పించడం జరిగిందన్నారు.

జిల్లా కన్వీనర్ నుండి బాధ్యతలు తీసుకుంటున్న బసాపురం నాగరాజ్

ఆమ్‌ఆద్మీ కన్వీనర్‌గా బసాపురం నాగరాజ్

ప్రజాశక్తి - ఆదోని

ఆమ్ ఆద్మీ పార్టీ ఆదోని నియోజకవర్గ కన్వీనర్‌గా బసాపురం నాగరాజ్ నియమితులయ్యారు. నియోజకవర్గ కన్వీనర్‌గా ఎన్నికైన సందర్భంలో ఆయన ఆదోనిలో ఆదివారం మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ షేక్ రఫీక్ అహ్మద్ సూచన మేరకు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు పర్యటిస్తామన్నారు. 2024లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఆదోని నియోజకవర్గం శాసన సభ సభ్యునిగా పోటీ చేస్తానన్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలు, పట్టణ కన్వీనర్లను త్వరలో ఎన్నుకుంటామని, సంస్థాగతంగా పార్టీని పటిష్టకు తోడ్పడతానని ఆయన తెలిపారు. విద్యావంతులు యువత సామాన్య ప్రజానీకం పార్టీలో చేరాలని కోరారు. కన్వీనర్‌గా ఎంపికైన సందర్భంగా నాగరాజ్‌ను పలువురు అభినందించారు.

ప్రజాభిమానమే గెలుపునకు నాంది

: కోట్ల సుజాతమ్మ

ప్రజాశక్తి - ఆలూరు

ప్రజాభిమానమే వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో గెలుపుకునాంది అని టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ కోట్లసుజాతమ్మ అన్నారు. ఆదివారం టిడిపి నాయకులు ప్రధాన రహదారి గుండా బైక్ ర్యాలీ, కారు కాన్వాయితో టిడిపి కార్యాలయానికి చేరుకొని ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు,కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం బిఆర్ అంబేద్కర్ క్యాలెండర్‌ను సుజాతమ్మతో పాటు రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి మనేకుర్తి రాజశేఖర్, కమ్మరచేడు మద్దిలేటి, అల్లప్ప, లింగయ్య, జయరంగా, బి.దేవేంద్ర,ఈరన్న,ఆదెప్ప,ముక్కన్న,నారాయణ,గంగప్ప,రవి ఆవిష్కరించారు. సుజాతమ్మ మాట్లాడారు.

బిఆర్ అంబేద్కర్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కోట్ల సుజాతమ్మ

అయోమయంలో టిడిపి కార్యకర్తలు

- చోద్యం చూస్తున్న అధిష్టానం

ప్రజాశక్తి - ఆదోని

టిడిపిలో ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపు పంచాయతీ తేలకపోవడంతో విభేదాలు ముదిరి రచ్చ కెక్కుతున్నాయి. పంచాయతీ తేల్చాల్సిన అధిష్టానం చోద్యం చూస్తుండడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. టిడిపి టికెట్ ఆశించే వారి సంఖ్య ఆదోని డివిజన్లో రోజురోజుకు పెరుగుతోంది. తమ బలబలాల, వివరాలు ఆర్థిక సామర్థ్యం గురించి అధిష్టానానికి దరఖాస్తు చేసుకుంటూ పార్టీ అధిష్టానాన్ని కలిసి వస్తున్నారు. ఇటీవల బాబు కర్నూలు జిల్లాలో నిర్వహించిన ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమం సందర్భంగా క్యాండెట్లను ప్రకటిస్తారని అందరూ భావించారు. ఆయన రోడ్ షో నిర్వహిస్తూ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి వెళ్లిపోయారు. ప్రస్తుత నియోజకవర్గ ఇన్చార్జిలను పిలిపించి మాట్లాడినట్లు సమాచారం. అయితే టికెట్ మాత్రం కన్ఫర్మ్ చేయకుండా పెండింగ్లో పెట్టడంతో సీనియర్లు కూడా అభద్రత భావానికి లోనవుతున్నారు. ఆదోనిలో మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత నియోజకవర్గ ఇన్చార్జి మీనాక్షి నాయుడు వర్సెస్ మాజీ నియోజకవర్గ ఇన్చార్జి గుడిసె కృష్ణమ్మ, సూరం భాస్కర్ రెడ్డి, మాన్వి దేవేంద్రప్ప, సౌదీ రావుఫ్, రామస్వామి, ఫక్రుద్దీన్ గ్రూపు వేరువేరుగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇదేమి కర్మ రాష్ట్రాన్ని కార్యక్రమం గ్రామాల్లో నిర్వహించడం వల్ల కార్యకర్తలు మాత్రం అయోమయం గురవుతున్నారు. ఎవరి వెంట వెళ్లాలో తెలియక తప్పించుకు తిరుగుతున్నారు. అధిష్టానం పిలిపించి నాయకులను ఒక తాటిపైకి తేవాలని కోరుతున్నారు. ఆలూరు నియోజకవర్గంలో కోట్ల సుజాతమ్మ వర్సెస్ వీరభద్ర గౌడ్ మధ్య టికెట్ వార్ కొనసాగుతుందని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. తమ వర్గానికే టికెట్ అంటూ ఎవరికి వారు చెప్పుకుంటున్నారని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. మంత్రాలయం నియోజక వర్గంలో ప్రస్తుత నియోజకవర్గ ఇన్చార్జి తిక్క రెడ్డి వర్సెస్ గోతుల దొడ్డి ఉలిగయ్య మధ్య ఆగాదం పెరుగుతోంది. టికెట్ ఈసారి బిసి సామాజిక వర్గానికి ఇస్తారని అక్కడ వేరే కుంపటి పెట్టి రాజకీయ కార్యక్రమాలు చేస్తున్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి వర్సెస్ కోట్ల కుటుంబం మధ్య గ్రూపు రాజకీయం నడుస్తోంది. కోట్ల క్యాంపు కార్యాలయం నిర్వహిస్తూ తన కనుకూలమైన నాయకులను కలుస్తూ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పత్తికొండ నియోజకవర్గంలో కుటుంబంలోనే టికెట్ల కోసం తీవ్రమైన పోటీ నెలకొంది. ఎమ్మెల్సీ ప్రభాకర్, కెఈ శ్యాంబాబులు ఆశిస్తున్నారు. ఎప్పుడైనా ఎన్నికలు రావచ్చని వైసిపి మాత్రం అభ్యర్థుల వ్యవహారం చక్కదిద్దుకొని ఎప్పుడైనా ఎన్నికలకు వెళ్లే అవకాశం లేకపోలేదని పలువురు భావిస్తున్నారు. టిడిపిలో మాత్రం టికెట్ల పంచాయతీ తేలకపోవడంతో క్యాడర్ మాత్రం నిరుసహంతో ఉందిని పలువురు చెబుతున్నారు. టికెట్ల పంచాయతీ రచ్చ కెక్కి వీధిన పడకుండా అధిష్టానం సీరియస్‌గా వ్యవహరించాలని ఆ పార్టీ క్యాడర్ కోరుతోంది.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి

- సర్పంచ్ రాధమ్మ

ప్రజాశక్తి - ఆస్పరి

ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను సిఎం జగన్ నిలబెట్టుకున్నారని సర్పంచి మూలింటి రాధమ్మ అన్నారు. నూతన సంవత్సర వేడుకను పురస్కరించుకుని ఆదివారం గ్రామ సచివాలయంలో పెన్షన్‌దారులకు రూ.2,750లను కెడిసిసి జిల్లా డైరెక్టర్ రాఘవేంద్ర,సింగిల్ విండో ఛైర్మన్ గోవర్ధన, జడ్పీటీసీ దొరబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ పంపిణీ వారోత్సవాల జరుగుతాయన్నారు. రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలుతో పెన్షన్లు క్రమంగా మూడు వేల వరకు పెంచుకుంటూ పోతానని పాదయాత్రలో చెప్పిన మెనీఫెస్టలో ఇచ్చిన హామీలు చేసి మాట నిలబెట్టుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం నూతనంగా సచివాలయ కన్వీనర్లుగా ఎన్నికైన సచివాలయం-1 తిమ్మప్ప, కృష్ణారెడ్డి, మూలింటి రాధమ్మ, సచివాలయం-2 కట్టెల గోవర్ధన్,ప్రకాష్,నాగచేన్నమ్మ లకు ఎగ్జిక్యూటివ్ అధికారి రామాంజనేయులు పూలమాలతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మహాలక్ష్మి,ఉపసర్పంచ్ వెంకటేశ్వరమ్మ, సొసైటీ మాజీ ఛైర్మన్ కేశవరెడ్డి,పంచాయతీ కార్యదర్శి రామక్రిష్ణ, వైసీపీ నాయకులు ప్రకాష్, గఫూర్, వీరేష్,రాజశేఖర్,విజయ్ కుమార్,మహానంది, రామాం జనేయులు, గోవిందరాజులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సిఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న సర్పంచి రాధమ్మ, లబ్ధిదారులు

మంత్రాలయం : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి గ్రామ సర్పంచ్ భీమయ్య అన్నారు. ఆదివారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వం నుంచి మంజూర్కైన 31 కొత్త పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికమని తెలిపారు. రాంపురం రెడ్డి సోదరులు విపక్షాల నాయకులకు కార్యకర్తలని చూడకుండా సంక్షేమ పథకాలు అందజేయడం వారి సహృదయానికి నిదర్శనం అన్నా రు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, నాయకులు జనార్దన్ రెడ్డి, వికెసి రఘు, బద్రినాథ్ శెట్టి, దామోదర గుప్తా, విశ్వనాథాచారి, వార్డు సభ్యులు వీరారెడ్డి భాస్కర్ పాల్గొన్నారు.

అవ్వ తాతల్లో ఆనందం : సర్పంచి ప్రేమ్ కుమార్

చిప్పగిరి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి జనవరి నుంచి రూ.2750 పింఛను అందిస్తున్న సందర్భంగా అవ్వదాతుల్లో ఆనందం వెలుబురు స్తుందని సర్పంచ్ ప్రేమ్ కుమార్ తెలిపారు. మండల పరిధిలో నేమకల్లు గ్రామంలో వేకువజామున అవ్వ తాతలకు పింఛను అందుకున్న సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు.

దేవనకొండ : మండలం పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పింఛన్లను గ్రామ సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్, ఉపసర్పంచ్ సులోచనమ్మ భర్త బెల్ ఈరన్న, ఎంపిటిసి నామాల శ్రీనివాసులు,మండలం యంపిపి భర్త దాసరిలు ముంబ ఆదివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు మెంబెర్ సువర్ణ భర్త చాకలి బడేసాబ్, సచివాలయం 2 కన్వీనర్ రాఘవేంద్ర, చాప ఈరన్న, గ్రామ పెద్ద వీసీ మాదన్న, వైస్సార్సిపి నాయకులు నాగన్న, లింగన్న, యేసేపు,తదితరులు పాల్గొన్నారు.

మంత్రాలయంలో..

చిప్పగిరి: పింఛన్ ఇస్తున్న వాలంటీర్

పింఛన్ ఇస్తున్న సర్పంచి అరుణ్ కుమార్

శ్రీమఠం పీఠాధిపతితో నటుడు జగ్గేష్

రాఘవేంద్రుని సన్నిధిలో కన్నడ సినీ నటుడు జగ్గేష్

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీ రాఘవేంద్రస్వామిని కర్నాటక రాష్ట్ర సినీ నటుడు రాజ్యసభ ఎంపీ జగ్గేష్ ఆదివారం దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న ఆయనకు శ్రీ మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకుని మంగళ హారతులు స్వీకరించారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు ఆయనకు శేష వస్త్రం ఫల మంత్రాక్షతలు మెమొంటో అందజేసి ఆశీర్వదించారు. అనంతరం శ్రీ మఠం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.

డ్రైనేజీ చాంబర్‌లో పడి తమిళనాడు భక్తుడు మృతి

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో రాఘవేంద్రస్వామి దర్శనార్థమై మంత్రాలయం వచ్చిన ప్రభాకరన్ (50)భక్తుడు డ్రైనేజీ చాంబర్‌లో పడి మృతి చెందాడు. ఎస్ఐ వేణుగోపాల్ రాజు తెలిపిన వివరాల ప్రకారం శనివారం నాడు తమిళనాడు రాష్ట్రానికి చెందిన 8 మంది స్నేహితులతో కలిసి రాఘవేంద్రస్వామి దర్శనానికి మంత్రాలయం వచ్చారు. కర్నాటక అతిథి గృహంలో విడిది చేశారు. రాత్రి వేళల్లో డ్రైనేజీ చాంబర్‌పై నిలబడి ఉండగా అకస్మాత్తుగాపైన ఉన్న మూత పగిలి లోపలికి పడి ఊపిరి ఆడక చనిపోయాడు. ఆదివారం ఉదయం పంచాయతీ కార్మికుల ద్వారా బయటకు తీశారని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మృతి చెందిన ప్రభాకరన్

శ్రీమఠంలో భక్తుల కోలాహలం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో భక్తుల కోలాహలం నెలకొంది. ఆదివారం ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా రాఘవేంద్రుని దర్శనార్థమై దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. గ్రామ దేవత మంచాలమ్మను రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకుని గడచిన సంవత్సరానికి వీడ్కోలు పలికుతూ ఈ కొత్త సంవత్సరంలో అన్ని శుభాలు జరగాలని కోరుకుంటూ పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు భక్తులకు ఫల మంత్రాక్షతలు అందజేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి స్వామి వారి పరిమళ ప్రసాదం విక్రయం చేశారు. ప్రసాద వితరణలో కూడా తగిన భద్రత కల్పించి ఉదయం 8.30 నుంచి అన్నపూర్ణ భోజనశాలలో రాత్రి 7.30 గంటల వరకు నిర్వహించారు. **స్వర్ణమయంగా మూల బృందావనం :** ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో రాఘవేంద్రుని మూల బృందావనం స్వర్ణమయమై భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం రాఘవేంద్రుని మూల బృందావనాన్ని పూజారులు నిర్మాల్యం చేసి తులసి అర్చన పంచామృతాభిషేకము నిర్వహించారు. అనంతరము బృందావనాన్ని స్వర్ణకవచాలతో పట్టు వస్త్రాలతో వివిధ పుష్ప హారాలతో అందంగా అలంకరిచారు. పీఠాధి పతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు మూల రాములకు విశిష్ట పూజలు నిర్వహించారు.

రద్దీగా ఉన్న శ్రీమఠం

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి - ఆదోని

డివిజన్ కేంద్రమైన ఆదోనిలో 2023 నూతన సంవత్సర సంబరాలు మిన్నంటాయి. చర్చిలు, దేవాలయాలు భక్తులతో కిటికిటిలాడాయి. ఉదయాన్నే చర్చిలకు వెళ్లి ప్రార్థనలు, ప్రత్యేక పూజలు నిర్వహించుకొని ఒకరికొకరు శు భాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఆదోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ శాంతా, కమిషనర్ రఘునాథ్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ నాగభూషణం రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ శు భాకాంక్షలు తెలియజేసుకుని సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆదోని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కు మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి రెవిన్యూ అసోసియేషన్ ఉద్యోగులు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. డిఎస్పీ కార్యాలయంలో సబ్ డివిజన్ పరిధిలోనే సిఐ, ఎస్సైలు డిఎస్పి వినోద్ కుమార్‌ను కలిసి బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆదోని టిడిపి మాజీ ఇంచార్జి గుడిసె కృష్ణమ్మ స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అభిమానుల రాకపోకలతో సందడిగా నెలకొంది. టిడిపి నాయకులు, అభిమానుల మధ్య భారీ కేక్ కట్ చేసి గుడిసె కృష్ణమ్మ మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వైసిపి పట్ల ప్రజల్లో వ్యతిరేకత భావన పెరిగిందని, కొత్త సంవత్సరం టిడిపికి కలిసొస్తుందన్నారు. ప్రభుత్వ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి టిడిపిని బలోపేతం చేయాలని నాయకులకు దశా దిశా నిర్దేశం చేశారు. ఆదోని పట్టణంలోని ఎస్‌కేడి కాలనీ సిఎస్ఐ చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో టీడీపీ యువ నాయకుడు సూరం శరన్ కుమార్ రెడ్డి హాజరై క్రైస్తవులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పాస్టర్ భాస్కర్ బాబు తో ప్రత్యేక ఆశీర్వాద ప్రార్థన పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధిష్టానం ఆదేశిస్తే టిడిపి తరపున ఆదోని నుండి బరిలో ఉంటామని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా టిడిపి కర్నూలు పార్లమెంటు కార్యదర్శి బుద్ధారెడ్డి, మారుతి నాయుడు, రంగస్వామి నాయుడులను టిడిపి నాయకులు తిమ్మప్ప, లక్ష్మీనారాయణ, వాల్మీకి వెంకటేష్, జయరాం ,సుబ్బు, రాజు,మల్లి,జగదీష్ తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

కేక్ కట్ చేసి సంబరం చేసుకుంటున్న గుడిసె కృష్ణమ్మ

సిఎస్ఐ చర్చిలో శుభాకాంక్షలు తెలియజేసిన సూరం శరన్ కుమార్ రెడ్డి

టిడిపి ఆధ్వర్యంలో.. హాలహర్వి : మండల కేంద్రమైన హాలహార్విలో స్థానిక టిడిపి జెండా సర్కిల్ వద్ద టిడిపి నాయకులు కార్యకర్తలు, టిడిపి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకున్నారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి రాముడు మాట్లాడుతూ మండలంలో టిడిపి అనుబంధంగా పనిచేస్తున్నటువంటి కార్యకర్తలు 2023 నూతన సంవత్సరంలో వారి వారి సమస్యలు పూర్తిగా తొలగి ప్రభుత్వాలు కూడా సానుకూలంగా స్పందించి వారికి ఇబ్బందులు లేకుండా చల్లగా సుఖశాంతులతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనయకులు వెంకటేశ్వర రెడ్డి, శ్రీదర్ మారుతి, రమేష్, ఐటీడీపీ మండల అధ్యక్షుడు హనుమత్ రెడ్డి పాల్గొన్నారు.

చిప్పగిరిలో.. మండల కేంద్రమైన చిప్పగిరిలో జడ్పిటిసి విరుపాక్షి, గుమ్మనూరులో వైసిపి కన్వీనర్ గుమ్మనూరు నారాయణ, ఎంపీపీ జూటూరు హేమలత మారయ్య మండల ప్రజలకు వేరువేరు కార్యక్రమాల ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర కాలంలో ప్రజలందరికీ మేలు జరిగేలా ఆ దేవుని ప్రార్థిస్తున్నామని వారు కోరారు.

ప్రజలు సంతోషంగా ఉండాలి

- వైసిపి నాయకులు వై. సీతారామిరెడ్డి

మంత్రాలయం : రామలింగేశ్వరస్వామి ఆశిస్సులతో ఆంగ్ల సంవత్సరాది నుంచి ప్రజలు సంతోషంగా ఉండాలని ఎమ్మిగనూర్ ఆర్టీసీ డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు వై సీతారామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని భీమా నిలయంలో వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి గ్రామ సర్పంచ్ భీమయ్య నాయకులు జనార్దన్ రెడ్డి వికెసి రఘులు ఆయనకు పూల మాల వేసి పుష్ప గుచ్ఛం అందజేసి ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ 2023 సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

వైసిపి నాయకులు వై. సీతారామిరెడ్డికి శుభాంక్షలు తెలుపుతున్న నాయకులు

ఆదోని మున్సిపల్ కార్యాలయంలో ..

మారుతీనాయుడుకి శుభాకాంక్షలు తెలియజేస్తున్న టిడిపి నాయకులు

హాలహర్వి : టిడిపి ఆధ్వర్యంలో..

దేశం నూతన సవాళ్లను ఎదుర్కొంటోంది

- రక్షించుకోవాల్సిన బాధ్యత మనదే.. ● సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు
- ఆకట్టుకున్న 'ఆట, పాట, మాట' కార్యక్రమం

డప్పు కొట్టి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభిస్తున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - భీమవరం

దేశ సార్వభౌమాధికారం, ప్రజాస్వామ్యం, భిన్నత్వంలో ఏకత్వం, భారత రాజ్యాంగం వంటి దేశ మూల స్తంభాలు నేటి పాలకుల విధానాల వల్ల దెబ్బతింటున్నాయని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు అన్నారు. వీటిని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. సిఐటియు 16వ రాష్ట్ర మహాసభను పురస్కరించుకుని పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని కేశవరావు హైస్కూల్ ఆవరణలో ప్రజానాట్య మండలి ఆధ్వర్యాన ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన ఆట, పాట, మాట కార్యక్రమాన్ని ఆయన డప్పు వాయించి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. దేశం నూతన సవాళ్లను ఎదుర్కొంటోందని తెలిపారు. పెరిగిన ధరలు, నిరుద్యోగం, పరిశ్రమల మూతతో కొనుగోలు శక్తి తగ్గి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తాయన్నారు. రైతాంగం ఎవరూ సుభిక్షంగాలేరని, వ్యవసాయరంగ కార్మికులు, ప్రజా జీవనం సైతం అతలాకుతలంగా మారింది తెలిపారు. దీనికి కారకులు ఎవరని ప్రశ్నించుకోవాల్సిన అవసరముందని పేర్కొన్నారు. కార్మిక, ప్రజా సమస్యలతోపాటు దేశ పరిరక్షణ కూడా మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర పూర్వ కార్యదర్శి మంతెన సీతారాం, సిఐటియు రాష్ట్ర నాయకులు నూర్ మహ్మద్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు

సిఐటియు రాష్ట్ర మహాసభ సందర్భంగా ప్రజానాట్య మండలి కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు, గేయాలు అందరినీ కట్టుకున్నాయి. గురజాడ మా అడుగుజాడ, దేశం అంటే మట్టి కాదు, మాకొద్దు నల్ల దొర తనము, కార్మిక కదంబం, చమట చుక్కా వంటి సాంస్కృతిక నృత్యాలు, ఆజాది డ్యాన్స్, ఆవాజ్ దో హమ్ ఏక్హై డాన్సులు అందర్నీ ఆలోచింపజేశాయి. ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి.మంగరాజు, ఎస్.అనిల్ కుమార్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ వలి, చైతన్య ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజా పరిరక్షణ సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నగరంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న ప్రజా పరిరక్షణ సమితి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. 2023 నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారు. సమితి అధ్యక్షుడు కె.బలరాం, ప్రధాన కార్యదర్శి డేవిడ్ అధ్వర్యంలో జరిగాయి. ముఖ్య అతిథిగా పద్మా నందయోగి పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ మానవాళి సుఖంగా, ఆరోగ్యంగా, ఆనందంగా, శాంతిగా, అష్టైశ్వర్యాలతో ఉండాలని కొరారు. ప్రజా పరిరక్షణ సమితి నాయకులు అన్నం పెట్టే రైతన్న కుటుంబ సభ్యులు రేమట రామాంజనేయులు, వెంకటేశ్వరమ్మను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రక్ష హాస్పిటల్ ఎండి నాగరాజు, రమణయాదవ్, సుబ్బయ్య, సమితి జిల్లా నాయకులు, వెంకటేశ్వర్లు, భీమలింగడు, ఎం రవిప్రసాద్, సూరి, శివమణి, బ్రహ్మం, పురుషోత్తం, వెంకటస్వామి, చంద్రకుమార్, శ్రీరాములు, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

ఆర్‌టిసి ఆర్ఎంను కలిసిన ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకత్వం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఎపిఎస్ఆర్‌టిసి ఆర్ఎంను ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకత్వం ఆదివారం కలిసి 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రీజినల్ కమిటీని ఎస్‌డబ్ల్యుఎఫ్ రీజినల్ గౌరవ అధ్యక్షులు ఎండి.అంజిబాబు, ఆర్ఎం కు పరిచయం చేశారు. ఆర్‌టిసి లో నెలకొన్న అనేక సమస్యలను నాయకత్వం ఆర్ఎం. దృష్టికి తెచ్చారు. ఆర్‌టిసి ప్రభుత్వంలో విలీనం ఐన తరువాత కొన్ని సమస్యలకు పరిష్కారం మాచేతిలో లేవని తెలిపారు. చాలా సర్వీసులు రద్దు అయ్యాయని అన్నారు. కర్నూలు-రాయచూర్ సర్వీసులు 10 వరకురద్దు అయ్యాయని తెలిపారు. వాటి పునరుద్దరణకు అధికారులతో చర్చిస్తున్నామని తెలిపారు. ఒక్కో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ అధ్యక్ష, కార్యదర్శులు సత్యరాజ్, వి.ఎస్.రాయుడు.ప్రచారకార్యదర్శి శేఖర్, నాయకులు నాగరాజు, నాయుడు, మధు, సలాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన పింఛన్ల డబ్బులు పంపిణీ

ప్రజాశక్తి తుగ్గలి

తుగ్గలి, శభాష్ పురం, బొందిమాడుగుల, ఎర్రగుడి, పెండేకల్లుతో పాటు వివిధ గ్రామాలలో ఆదివారం తెల్లవారుజామునే అవ్వతాతల ఇంటి వద్దకే వాలంటీర్లు వెళ్లి పింఛన్ల డబ్బులను లబ్ధిదారులకు అందజేశారు . ఈ కార్యక్రమాన్ని వైసిపి తుగ్గలి సచివాలయ కన్వీనర్ మోహన్ రెడ్డి స్థానిక వైసిపి నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి, శభాష్‌పురంలో హనుమంతు, పెండెకల్లులో బసిరెడ్డి, బొంది మడుగులలో ఈశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల పాదయాత్రలో ఇచ్చిన హామీలను 98 శాతం అమలు చేశారన్నారు. అందులో భాగంగా పింఛన్ లబ్ధిదారులకు అదనంగా రూ.250 పెంచి మొత్తం రూ.2,750 ఇచ్చారు. దీంతో ఆనంద ఉత్సవాలలో అవ్వతాతలు మునిగి తేలుతున్నారున్నారు.

కర్నూలు చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు చిల్డ్రన్స్ క్లబ్ కన్వీనర్ ఎస్.ఉమాదేవి ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పిల్లలందరూ ఒకరికొకరు హ్యాపీ న్యూ ఇయర్ అంటూ చిరునవ్వులతో సందడి చేశారు. చిల్డ్రన్స్‌క్లబ్‌లో సభ్యులుగా చేరి కలిసి మెలిసి ఉండాలని ఇదొక్కరోజే సంతోషం కాదు ఎల్లపుడు సంతోషంగా ఉంటూ బాగా చదువు కొనసాగించి తల్లిదండ్రులు, టీచర్లను గౌవరిస్తూ, కోట్టుకోకుండా, తిట్టుకోకుండా మనమందరం ఉండాలని, 9 వతరగతి సుశాంత్, ఇంటర్మీడియట్ చదువు తున్న ఉషా పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. జైకృష్ణ,లక్కీ, స్వాతి, పద్దు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలకు ఉద్యోగులు దూరం

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

నూతన సంవత్సర వేడుకలు 2023కు కర్నూలు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వోద్యోగులు దూరంగా ఉన్నారు. ఎపి ఉద్యోగ ఉపాధ్యాయ ఐకాస జెఎసి నేతలు ముందుగానే కర్నూలు జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం లేదని ప్రకటించారు.

అందుకనుగుణంగానే ఏ ఒక్క ఉద్యోగ సంఘం నాయకులు, ఉద్యోగులు తమ కార్యాలయాలకు వచ్చి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోలేదు. జనవరి ఫస్ట్ ఆదివారం వచ్చినా ఎన్‌జిఒలు తమ కార్యాలయాలకు వెళ్లడం, జిల్లా కలెక్టర్‌ను, ఇతర ఉన్నతాధికారులకు వారి కార్యాలయాల్లో కలిసి శుభాకాంక్షలు తెలియడం ఎప్పటి నుంచో ఆనవాయితీగా వస్తోంది. ఈసారి మాత్రం ఎన్‌జిఒలు ఎవరూ తమ కార్యాలయాలకు వెళ్లడంగానీ, అధికారులను కలిసి శుభాకాంక్షలు తెలియజేయడంగానీ చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు బకాయిలను చెల్లించకపోవడంతో ఉద్యోగులు అసంతృప్తితో ఉన్నారు. జనవరి ఒకటో తారీఖు వచ్చినప్పటికీ ఉద్యోగులకు, పెన్షనర్లకు జీతాలు, పెన్షన్ కూడా రాకపోవడంతో ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవహార శైలిని నిరసిస్తూ ఏ ఒక్క ఉద్యోగీ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోలేదు.

అనుమాన స్పదంగా మహిళ మృతి

ప్రజాశక్తి -గోనెగండ్ల

కర్నూలు జిల్లా గోనెగండ్లలోని చదువుల రామయ్య కాలనీకి చెందిన మెహరీన్ బి అనుమానాస్పదంగా ఉరివేసుకొని మృతి చెందింది. మృతురాలి తండ్రి షేక్‌వలి తెలిపిన వివరాల మేరకు ఓర్వకల్లు మండలం హుసేనాపురానికి చెందిన షేక్ వలి తన పెద్ద కుమార్తె మెహరున్‌బీని గోనెగండ్ల గ్రామం చదువుల రామయ్య కాలనీకి చెందిన షేక్ హుస్సేన్ మియా కుమారుడు మహబూబ్ బాషాకు ఇచ్చి నాలుగేళ్ల క్రితం వివాహం చేశారు. వారికి మూడు సంవత్సరాల కుమారుడు కూడా ఉన్నాడు. గత కొంతకాలంగా భార్యాభర్తలు అత్తమామ మధ్య చిన్నచిన్న గొడవలు జరుగుతుండగా తాము వాటిని సర్ది చెప్పి కాపురానికి పంపామని అన్నారు. కాగా ఆదివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో తమ కూతురు ఉరివేసుకొని మృతి చెందిందని సమాచారం రాగా గోనెగండ్లకు వచ్చామని తమ కూతురిని అల్లుడు అత్తమామలే చంపి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు గోనెగండ్ల ఎస్ఐ తిమ్మారెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎంపిపి వెంకటేశ్వరమ్మ

వైఎస్ఆర్ పెన్షన్‌ను పంపిణీ చేసిన ఎంపిపి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రభుత్వం పెంచిన వైఎస్ఆర్ పెన్షన్ నూతన సంవత్సరం సందర్భంగా లబ్ధిదారులకు కర్నూలు ఎంపిపి వాసు వెంకటేశ్వరమ్మ ఆదివారం ఉంచాల గ్రామంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రూ.2750 పింఛన్ను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ దారులకు ప్రతి ఏడాది పెంచుతూ పోతుందన్నారు. అనేక సంక్షేమ పథకాలను చేపడుతున్నదని తెలిపారు. అందుకే వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ప్రతికుటుంబానికి సంక్షేమ పథకాలు వర్తింపజేస్తున్నది తెలిపారు. ఈ క్రమ కార్యక్రమంలో సర్పంచి విద్యాసాగర్ మాజీ వైస్ ఎంపిపి ధర్మవరం వాసు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తుగ్గలిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి -తుగ్గలి

మండల కేంద్రమైన తుగ్గలి, శభాష్ పురం, పెండేకల్లు, రాతన, తదితర గ్రామాలలో పాటు వివిధ గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రమైన తుగ్గలిలో ఉన్న దివంగత నేత మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి తనయుడు, రమణారెడ్డి శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి యువ నాయకులు మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ విజయలక్ష్మి గృహాలలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మండలం పరిధిలోని వివిధ గ్రామాల నుండి నాయకులు కార్యకర్తలు తరలివచ్చి నాయకులుకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా శభాష్ పురంలో, రాంపల్లి లో, పెండేకల్లులో రాతనలో వైసిపి నాయకుల ఇల్లు దగ్గర సందడి ఏర్పడింది. పత్తికొండలో ఎమ్మెల్యే శ్రీదేవి నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలలో జడ్పిటిసి పులికొండ నాయక్, నాయకులు రామచంద్రారెడ్డి, నగేష్ యాదవ్, నారాయణ నాయక్,రాతన మోహన్ రెడ్డి, శభాష్ పురం హనుమంతు, నాగభూషణం, రెడ్డి, బసిరెడ్డి, గుంత రాఘవేంద్ర, ముక్కెళ్ళ గిడ్డయ్య, బొందిమడుగుల ఈశ్వర్ రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్షన్ పంపిణీ చేస్తున్న వైసిపి తుగ్గలి సచివాలయ కన్వీనర్ మోహన్ రెడ్డి స్థానిక వైసిపి నాయకులు

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ వేడుకలు

ప్రజాశక్తి -మద్దికెర

ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ సందర్భంగా మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ దగ్గర గల కెవిఆర్ జడ్‌పి బాలికల పాఠశాల సమీపంలో ఎస్ఎఫ్ఐ పతాకాన్ని యుటి ఎఫ్ నాయకుడు ఎంజి. నాగరాజు ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కడవల రవికుమార్ మాట్లాడుతూ విద్యా రంగంలో ఉన్న సమస్యలను తీర్చడం కోసం నిరంతరం పాటుపడుతున్న విద్యార్థి సంఘం ఏదైనా ఉందంటే అది ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం మాత్రమేనని విద్యార్థులకు సమస్య ఉందని అనిపిస్తే ముందుగా గుర్తుకొచ్చే సంఘం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘమన్నారు. మద్దికెరలో ప్రధాన సమస్య ప్రభుత్వ జూనియర్ కాలేజ్, కళాశాల ఏర్పాటు చేసే వరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు నాగరాజు, విశ్వనాద్ పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ మాజీ నాయకుడు చొక్కా సునీల్ కుమార్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు వంశీ, ఉపాధ్యక్షులు హరి, ఆకాష్, పీరా, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

గంథ్రాలయ సంస్థ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు

ఈ సంవత్సరం అంతా మంచి జరగాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు జిల్లా కేంద్ర గ్రంధాలయం నందు ఆదివారం 2023 నూతన సంవత్సరం వేడుకలు జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు మద్దూర్ సుభాష్ చంద్రబోస్ , సంస్థ కార్యదర్శి కె ప్రకాష్ జిల్లా గ్రంధాలయ సంస్థ ఉద్యోగస్తులు కలిసి కేక్ కట్ చేసి పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మద్దూరు సుబాష్ చంద్రబోస్, కె .ప్రకాష్ మాట్లాడుతూ ఉద్యోగస్తులకు, ప్రజలకు, పాఠకులకు ఈ సంవత్సరం అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. జిల్లా గ్రంధాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వజ్రాల గోవిందరెడ్డి, సంఘం కార్యదర్శి ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పేద ప్రజలకు పెన్షన్ పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి రోజా వీధి వైసిపి కన్వీనర్ సఫియా ఖాతున్ వార్డులోని పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వం నూతనంగా పెంచిన రూ.2750 లను ఆదివారం పంపిణీ చేశారు. పేదల జీవితాల్లో నూతన సంవత్సరం ఆనందాలని నింపాలని ఆమె కాంక్షించారు. కార్యక్రమంలో వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మద్దికెరలో నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-మద్దికెర

మండల కేంద్రమైన మద్దికెరలో స్థానిక సిపిఎం జెండా సర్కిల్ వద్ద ఆదివారం హమాలీ వర్కర్లు, ఆశా వర్కర్లు, స్వచ్ఛభారత్ వర్కర్లు, పంచాయతీ వర్కర్లు, సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మండల కార్యదర్శి రాముడు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. మండల కార్యదర్శి రాముడు మాట్లాడుతూ మండలంలో సిఐటియు అనుబంధంగా పనిచేస్తున్న వర్కర్లు 2023 నూతన సంవత్సరంలో వారి వారి సమస్యలు పూర్తిగా తొలగి ప్రభుత్వాలు కూడా సానుకూలంగా స్పందించి వారికి ఇబ్బందులు లేకుండా చల్లగా సుఖశాంతులతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అమాలి, ఆశా వర్కర్లు, మహిళలు పాల్గొన్నారు

ఉద్యమ నాయకులను గెలిపించండి : ఎస్‌టియు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

మార్చిలో జరుగనున్న శాసనమండలి ఎన్నికలలో ఉద్యమ నాయకులు పోతుల నారాజు, కత్తి నరసింహారెడ్డిని గెలిపించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న అన్నారు. ఆదివారం నగరంలోని సలాంఖాన్ ఎస్‌టియు భవన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఎస్.గోకారి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హెచ్.తిమ్మన్న మాట్లాడుతూ ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనేకమంది పెట్టుబడిదారులు ధనవంతులు పోటీలో నిలిచారన్నారు. శాసనమండలిలో ప్రజా సమస్యలే ఎజెండాగా పెట్టుకుని ముందుకు వెళుతున్నటువంటి అభ్యర్థుల కత్తి నరసింహారెడ్డి , పోతుల నారాజులను గెలిపించాలని కోరారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేసే వారిని మాత్రమే మండలికి పంపించాలని కోరారు.

నూతన సంవత్సర వేడుక దృశ్యమాలిక

ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్‌కు పుష్పగుచ్చంతో శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారి

కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్ఎస్ అధికారి వేణుగోపాల్, డిప్యూటి కమిషనర్ అనురాధ , తదితరులు

ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్‌ను గజమాలతో సన్మానిస్తున్న అభిమాని

ప్రజాశక్తి క్యాలెంబర్‌ను ఆవిష్కరిస్తున్న కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, ప్రజాశక్తి మేనేజర్ నరసింహా, ఎడిషన్ ఇన్‌ఛార్జి పి.చంద్రయ్య, జిల్లా ఇన్‌ఛార్జి ఎం.రాజు, సిబ్బంది ఎల్లాగౌడ్, హరికృష్ణ, విలేకరులు ముని స్వామి, యూసుఫ్‌ఖాన్

జెసికి శుభాకాంక్షలు తెలుపుతున్న డ్వామా పిడి.అమర్‌నాథ్‌రెడ్డి



చిన్న సుబ్బయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ఉద్యోగులకు 'ముఖ' హాజరు

- నేటి నుంచి జిల్లా కార్యాలయాల ఉద్యోగులకు అమలు
- రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల హాజరు కోసం తీసుకొచ్చిన ఫేస్ రికగ్నైజేషన్ యాప్ ఉపాధ్యాయులను ముప్పతిప్పలు పెట్టగా అదే యాప్ ద్వారా ఉద్యోగుల హాజరును నమోదు చేయనున్నారు. సోమవారం నుంచి జిల్లా కార్యాలయాల ఉద్యోగులకు ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.. ఉద్యోగులు తమ ఫోన్‌లలోనే ఫేస్ రికగ్నైజేషన్ యాప్ ద్వారా రోజు వారీ హాజరు నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సోమవారం నుంచి జిల్లా కార్యాలయాల ఉద్యోగులకు ఈ విధానాన్ని అమలు చేయనున్నాఉ. ఆగస్టు 16 నుండి ఉపాధ్యాయులకు ఈ విధానాన్ని మొదలు పెట్టారు. సర్వర్ మొరాయిస్తుండడంతో ఉపాధ్యాయులు సెల్ ఫోన్‌తో కుస్తీ పడ్డారు. మారుమూల ప్రాంతాల్లో నెట్ కవరేజ్ లేకపోవడంతో యాప్ ఓపెన్ కాకపోవడం, సర్వర్లు పని చేయకపోవడంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉపాధ్యాయులు ఉదయం 8 నుండి 9 గంటలలోపు యాప్ ఓపెన్ చేసి ముఖహాజరు వేయాలి. ముఖం యాప్‌లో కనపడాలి లేకుంటే హాజరు లేనట్టే. ప్రభుత్వం కేటాయించిన సమయం దాటితే ఆరోజు సెలవు పెట్టుకోవాల్సి వస్తుంది. లేకుంటే గైర్హాజర్ కిందకు వస్తారు. కాబట్టి ఎలాగైనా యాప్‌లో హాజరు వేసుకోవాలని ఉపాధ్యాయులు విశ్వ ప్రయత్నాలు ఇప్పటికీ చేస్తున్నారు. ఇప్పుడు ఈ విధానాన్ని ఉద్యోగులకు అమలు చేయనుండటంతో వారికి కూడా ఇబ్బందులు తప్పేలా లేవు. ఉమ్మడి జిల్లాలో 45 వేల మంది ఉద్యోగులు ఉన్నారు. వారిలో దాదాపు 5 వేల మంది కర్నూలు, నంద్యాల జిల్లా కేంద్రాల్లో పని చేస్తున్నారు. వారందరూ తమ ఫోన్లలో ఫేస్ రికగ్నైజేషన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని సోమవారం నుంచి ఆ యాప్ ద్వారా హాజరువేయాల్సి ఉంది. ఉపాధ్యాయులు అటెండెన్స్ వేయడానికి తమ సెల్ ఫోన్‌లు పట్టుకొని నెట్ కోసం అటు ఇటు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు ఉద్యోగులకు కూడా అవే కష్టాలు తలెత్తే పరిస్థితి ఉందని ఉద్యోగుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి.

ఉద్యమాల వేగుచుక్క కామ్రేడ్ చిన్న సుబ్బయ్య

11వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి సిపిఎం నాయకులు నివాళ్లు

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఉద్యమాల వేగుచుక్క కామ్రేడ్ చిన్న సుబ్బయ్య అనిసిపిఎం సీనియర్ నాయకులు ఏ.రాజశేఖర్, వై.నాగేంద్రుడు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.యేసు రత్నం, పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్‌లు పేర్కొన్నారు. ఆదివారం పట్టణం లోని డాక్టర్ ఏ.ధనుంజయ మీటింగ్ హాల్‌లో కామ్రేడ్ చిన్న సుబ్బయ్య 11వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేసిన తర్వాత 1964లో సిపిఎంగా విడిపోయిన సందర్భంలో కామ్రేడ్ ఏ.చిన్న సుబ్బయ్య సిపిఎంవైపే నిలబడి ఆత్మకూరు, నందికొట్కూరు ఉమ్మడి తాలూకాలో ప్రజా, వ్యవసాయ కూలీలు, రైతాంగ సమస్యలపై పోరాటాలు చేశారన్నారు. వ్యవసాయ కూలీలకు భూములు పంచి ఈ ప్రాంతంలో సిపిఎం నిర్మాణానికి బీజాలు వేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆయన 103 సంవత్సరాలు జీవించారని, చివరి శ్వాస వరకు కూడా సిపిఎం అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఆయనతోపాటు కుటుంబ సభ్యులు, బంధువులందరినీ సిపిఎం వైపు నిలబెట్టిన వ్యక్తి అన్నారు. చిన్న సుబ్బయ్య జీవితం నేటితరం మార్క్సిస్టు నాయకులు, కార్య కర్తలకు ఆదర్శమన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సురేంద్ర, రామ్ నాయక్, షేక్ ఇస్మాయిల్, నాగేశ్వరావు, మీనాక్షమ్మ, మా భాష, వెంకటేశ్వర్లు, వీరన్న, వెంకట స్వామి గౌడ్, ప్రజా సంఘాల నాయకులు బిఎస్ వలి, షీలార్, ఖుర్షీద్, నూర్, బాలాజీ రావు, భాస్కర్, మహమ్మద్, మల్లయ్య, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- ప్రజా ప్రతినిధుల ఇళ్ల వద్ద నాయకులు, అభిమానుల సందడి
- పూలమాలలు, బొకేలతో శుభాకాంక్షలు
- పుస్తకాలు, జామెంట్రీ బాక్సులు అందజేసి శుభాకాంక్షలు తెలిపిన శిరివెళ్ల నేతలు

నంద్యాల జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను జిల్లా అధికారులు, ప్రజలు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులతో పాటు పలువురు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రముఖులకు పలువురు అభిమానులు, శ్రేయోభిలాషులు పూలమాలలు, బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శిరివెళ్ల నేతలు వినూత్నంగా విద్యార్థులకు ఉపయోగపడే నోటు పుస్తకాలు, జామెంట్రీ బాక్సులు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. (వార్త 6లో..)

ఎమ్మెల్యే శిల్పా రవి దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

అవుకు జలాశయంలో బోటు షికారు

- పర్యాటకులతో కిటకిట

ప్రజాశక్తి - అవుకు

చుట్టూ అందమైన కొండలు, మధ్యలో జలాశయం.. అందులో బోటు ప్రయాణం పర్యాటకులకు ఓ అనిర్వచనీయమైన అనుభూతిని మిగులుస్తుంది. అవుకు జలాశయం వద్ద ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ వారు ఏర్పాటు చేసిన బోటింగ్ కేంద్రం నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం పర్యాటకులతో కిటకిటలాడింది. అవుకు ప్రాంత రైతుల కోసం నాడు అవుకు ప్రాంతాన్ని పాలించిన నల్ల తిమ్మరాజు 1538లో అవుకు చెరువు నిర్మించాడు. ఈ చెరువు వలన వందలాది ఎకరాల్లో రైతులు వరి పంటను సాగు చేస్తున్నారు. అందువలనే ఈ చెరువును తిమ్మరాజు చెరువు అని పిలుస్తారు. ఈ ప్రాంత రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర రెడ్డి, నాటి శాసనసభ్యులు చల్లా రామకృష్ణారెడ్డి కృషి వలన అవుకు చెరువును నాలుగు టిఎంసిల సామర్థ్యం గల రిజర్వాయర్‌గా మార్చారు. దివంగత ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి అవుకు ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో పర్యాటకుల జలవిహారనికి అవసరమైన బోటింగ్ కేంద్రాన్ని 2018లో ఏర్పాటు చేశారు. పర్యాటకుల కోసం ఐదు మంది జల విహారం చేసేందుకు వీలుగా స్పీడ్ బోటు, కుటుంబ సభ్యులతో జలవిహారం చేసేందుకు సికార బోటు, హ్యాపీ హాలిడే బోట్లు ఉన్నాయి. అలాగే పర్యాటకుల విడిది కోసం గెస్ట్ హౌస్, రెస్టారెంట్లను నిర్మించారు. అవుకు పర్యాటక కేంద్రానికి 12 కిలోమీటర్ల దూరంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బెలుం గుహలు ఉండడంతో పర్యాటకులకు సెలవు రోజుల్లో ఒక రోజు కుటుంబ సభ్యులతో ఆహ్లాద వాతావరణంలో గడిపేందుకు అనువుగా ఉంటుంది. పర్యాటకుల కోసం చైనీస్, తందూరి, ఇండియన్ వంటకాలతో కూడిన రెస్టారెంట్‌ను, చిన్న పిల్లల కోసం ఆట వస్తువులు, కూల్ డ్రింక్స్, స్నాక్స్, ఐస్ క్రీమ్ పార్లర్ ఏర్పాటు చేసినట్లు పర్యాటక కేంద్రం నిర్వాహకుడు శ్రీనివాస నాయుడు తెలిపారు. ప్రతి రోజూ 100 నుండి 200 మంది వరకు పర్యాటకులు వస్తూ ఉంటారని, సెలవు రోజులలో 400 నుండి 500 మంది వరకు పర్యాటకులు వస్తూ ఉంటారని తెలిపారు.

బోటింగ్ కేంద్రం వద్ద సందర్శకుల తాకిడి

జలాశయంలో దూసుకెళుతున్న స్పీడ్ బోట్

నేడు స్పందన కార్యక్రమం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని వైఎస్సార్ సెంటినరీ హాలులో నేడు స్పందన కార్యక్రమం ఉంటుందని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జనవరి జిల్లా అధికారులందరూ హాజరుకావాలని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడా యథాతథంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎంఇఒ, ఇద్దరు ఉపాధ్యాయులకు

షోకాజ్ నోటీసులు జారీ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన జూపాడుబంగ్లా ఎంఇఒ, చాబోలు మండల పరిషత్ పాఠశాలలోని ఇద్దరు ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారిణి అనురాధ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు డీఈవో ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి ప్రవీణ్ ప్రకాష్ జూపాడుబంగ్లా మండలంలోని పలు పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారని, అందులో భాగంగా శనివారం కె.చాబోలు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని 5వ తరగతి పరిసరాల విజ్ఞానం వర్క్ బుక్కులో విద్యార్థుల చేత ఏమీ రాయించకపోవడం, మరొక ఉపాధ్యాయుడు ఉద్దేశ పూర్వకంగా సెలవు పెట్టడం, అదే పాఠశాలలో 19 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ ఒకరిని డిప్యుటేషన్ వేయకపోవడంపై ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారిపై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. విధుల్లో నిర్లక్ష్యం, అలసత్వం ప్రదర్శించిన ఎంఇఒ, ఇద్దరు ఉపాధ్యాయులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిఇఒను ఆదేశించారు. దీంతో డిఇఒ షోకాజ్ నోటీసులు జారీచేశారు. మండల విద్యాశాఖాధికారులు, సిబ్బంది నిరంతరం పాఠశాలల పర్యవేక్షణ జరపాలని, ఎప్పటికప్పుడు నివేదికలు జిల్లా కార్యాలయానికి పంపాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎవ్వరిని వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు.

నూతన సంవత్సర వేడుకలకు ఉద్యోగులు దూరం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నూతన సంవత్సరం వేడుకలకు ఉద్యోగులు దూరంగా ఉన్నారు. ఆదివారం జరిగిన కొత్త సంవత్సరం వేడుకలను ఉద్యోగులు జరుపుకోలేదు. ప్రభుత్వం ఉద్యోగులకు ఒకటో తారీఖుకు జీతాలు వేయకపోవడంతో వేడుకలను బహిష్కరించినట్లు ఏపి ఎన్‌జిఒ పట్టణ అధ్యక్షులు మణి శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ రూపంలో ప్రభుత్వానికి తమ నిరసనను వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు తక్షణమే వేయాలని డిమాండ్ చేశారు.

అంగన్ వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

ప్రజాశక్తి - డోన్

నంద్యాల జిల్లా ఐసిడిఎస్ డోన్ మెయిన్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ (ఆయాలు) నియామకం కోసం మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఐసిడిఎస్ సిడిపిఒ ఎస్.శంషాద్‌బేగం కోరారు. అంగన్ వాడీ కార్యకర్త పోస్టుకు అభ్యర్థులు 10 వతరగతి ఉత్తీర్ణులయి ఉండాలని, 2022 జులై ఒకటి నాటికి 21 సంవత్సరాలు నిండి ఉండాలని 35 సంవత్సరాల లోపు వారయి ఉండాలన్నారు. అభ్యర్థులు వివాహితురాలయి, పని చేసే కేంద్రానికి స్థానికంగా నివాసం ఉండాలన్నారు. అంగన్ వాడీ ఆయా పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణులయి ఉండాలన్నారు. 2022 జులై ఒకటి నాటికి 21 సంవత్సరాలు నిండి ఉండాలని 35 సంవత్సరాల లోపు వారయి ఉండాలన్నారు.

అంగన్ వాడీ కార్యకర్తల పోస్టులు : డోన్‌లో 24 ఖాళీలకు ఒసి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. హెడ్‌పిపల్లి ఒకటి బిసి డిఅభ్యర్థినుంచి, గుడిపల్లి ఒకటి ఒసి, మెట్టుపల్లి రెండు ఖాళీలకు ఆడబ్ల్యుఎస్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అంగన్ వాడీ ఆయా పోస్టులకు అలెబాద్ ఎస్‌టి, మడినేనిదొడ్డి ఇడబ్ల్యుఎస్, పిడి మల్కాపురం బిసి-డి, బోయిన్‌చెరువుపల్లి రెండు పోస్టులకు ఎస్‌సి, డోన్ ఐదు పోస్టులకు బిసి-డి, డోన్ మరో 16 పోస్టులకు బిసి-ఇ, ప్యాపిలి తొమ్మిది పోస్టులకు బిసి-బి, సీసం గుంతల ఒసి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

జతపరచాల్సిన సర్టిఫికెట్లు: వయస్సు ధృవీకరణ పత్రం, కులం, విద్యార్హతలు, నివాస స్థల ధృవీకరణ, వితంతువులయితే భర్త మరణ ధృవీకరణ పత్రం, వికలాంగులయితే పిహెచ్ సర్టిఫికెట్, వితంతువు అయినచో 18 సంవత్సరాలలోపు పిల్లలు ఉన్నచో పిల్లల వయస్సు దృవీకరణ పత్రం, ఆదార్‌కార్డు, రేషన్ కార్డు జతపరచాలన్నారు. దరఖాస్తు వెంట జిరాక్స్ కాపీలను సెల్ఫ్ అటెస్టెడ్‌తో జతచేయాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తును జనవరి ఒకటి నుంచి 10వ తేదీలోపు సిడిపిఒ కార్యాలయంలో సాయంత్రం ఐదుగంటలలోపు సమర్పించాలన్నారు.

బాచేపల్లె వాసి మాబు షరీఫ్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ



ఆళ్లగడ్డ మండలం బాచేపల్లే గ్రామానికి చెందిన మాబు షరీఫ్‌కు కోనేరు లక్ష్మయ్య ఫౌండేషన్(కేఎల్ యూనివర్సిటీ) వారు డాక్టరేట్ ప్రధానం చేసింది. కేఎల్ యూనివర్సిటీలో ప్రధానోపాధ్యాయులైన డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ వేణుగోపాలరావు, డాక్టర్ నరసింహారాజుల పర్యవేక్షణలో అంతర్గత నియంత్రణ నమూనాను ఉపయోగించి సమయం ఆలస్యం ప్రక్రియ కోసం బలమైన పిఐడి కంట్రోలర్ రూపకల్పన, విశ్లేషణ అనే శీర్షికపై పరిశోధన జరిపారు. మనం చేసే పనిలో సమయం ప్రధానమైనది. ఈ జనరేషన్లో సమయం, ప్రాముఖ్యత చాలా అవసరం. సమయం తగ్గించి పనిని తొందరగా, చాలా నాణ్యతగా చేయడానికి కంట్రోలర్‌ను రూపొందించారు. ఈ నేపథ్యంలో మాబుషరీఫ్ కు డాక్టరేట్ ప్రధానం చేసి యూనివర్సిటీ వారు అభినందించారు.

ముసుల మడుగులో బైకు దగ్ధం

ప్రజాశక్తి - కొత్తపల్లి

కొత్తపల్లి మండలం ముసలమడుగు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి బైకును కొందరు వ్యక్తులు కాల్చివేసిన ఘటన ఆదివారం పెద్ద గుమ్మడాపురం పొలిమేరలో చోటు చేసుకుంది. వివరాలు.. ముసలమడుగు గ్రామానికి చెందిన మహమ్మద్ ఇసాక్ పెద్ద గుమ్మాడాపురం గ్రామ సమీపంలో 15 ఎకరాల పొలం కౌలుకు తీసుకుని పంటలు సాగు చేస్తున్నాడు. ఆదివారం పొలానికి నీరు పెట్టేందుకు బైక్‌పై వెళ్ళాడు. బైక్‌ను గ్రామ సమీపంలో ఉన్న కొండ వాగు ప్రాంతంలో ఉంచి పొలం వద్దకు వెళ్లాడు. పెద్ద గుమ్మడాపురం గ్రామానికి చెందిన రమణ నాయక్ తో పాటు ఇద్దరు వ్యక్తులు అక్కడే మద్యం సేవిస్తున్నారు. గతంలో రమణ నాయక్‌పై నమోదైన దొంగతనం కేసులో ఇస్సాక్ భార్య సాక్షిగా ఉన్నారు. ఇది మనసులో పెట్టుకున్న రమణ నాయక్ బైకుకు నిప్పంటించాడని ఇసాక్ వాపోయారు. బైకు పూర్తిగా కాలి బూడిదయింది. ఈ ఘటనపై కొత్తపల్లి పోలీస్ స్టేషన్లో మహమ్మద్ ఇసాక్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు.

కాలిపోతున్న బైక్

ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎర్రగుడి సర్పంచి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని ఎర్రగుడి మాజీ గ్రామ సర్పంచి యాపర్ల వెంకటేశ్వర రెడ్డి, సర్పంచ్ కబగిరి స్వామి ఆదివారం నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డిని కలిసి నూతన సంవత్సర, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎర్రగుడిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు, గ్రామంలో గ్రావెల్ రోడ్డు, సిసి రోడ్లు, దోబీ ఘాటు ఏర్పాటుకు నిధులు కేటాయించాలని ఎంపీ దృష్టికి వారు తీసుకెళ్లారు. ఎంపీ స్పందించి ఎర్రగుడి గ్రామానికి తమకు అవినాభావ సంబంధం ఉందని, తప్పకుండా నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో రామ్మోహన్ యాదవ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

క్యాలెండరును ఆవిష్కరిస్తున్న డిఇఒ

పాఠశాలల బలోపేతానికి తోడ్పాటునిస్తాం : డిఇఒ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయ సంఘాలు కృషి చేసినంత వరకు విద్యాశాఖ సహకారం ఎప్పటికీ ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారిణి అనురాధ అన్నారు. నూతన సంవత్సర సందర్భంగా ఆదివారం నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎం.అనురాధ ఎస్టీయు కార్యాలయంలో కేక్ కట్ చేసి, రాష్ట్ర సంఘం రూపొందించిన క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అజాంబేగ్, రాష్ట్ర సహాధ్యక్షులు ఎస్.చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇవి.గోపాలకృష్ణ, సీనియర్ నాయకులు సుబ్బారాయుడు, జయప్రకాష్, ఎల్.సుబ్బయ్య, రాష్ట్ర టెక్నికల్ కమిటీ కన్వీనర్ నాగేంద్రకుమార్, శ్రీనివాస రావు, రామిరెడ్డి, నరసింహారావు, నాగేశ్వర్ రెడ్డి, మద్దిలేటి, వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

నూతన పింఛన్లు పంపిణీ

- కొలిమిగుండ్ల మండలానికి 237 పింఛన్లు మంజూరు
- వైసిపి మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమిగుండ్ల మండలానికి కొత్తగా 237 పింఛన్లు మంజూరయినట్లు వైసిపి మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని చింతలాయపల్లె గ్రామంలో కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ అంబటి రామసులోచన, వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువు రెడ్డి, నాయకులు చంద్రమోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జయరామకృష్ణ, మండల అధ్యక్షురాలు కే.నాగవేణి, చింతలాయపల్లి సర్పంచ్ లక్ష్మీనారాయణ యాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల నాయకులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చింతలాయపల్లి గ్రామ పంచాయితీలో కొత్తగా 17 పింఛన్లు మంజూరు అయినట్లు చెప్పారు. పింఛన్ల పెంపు పట్ల సిఎం జగన్మోహనరెడ్డి, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామి రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే కలవటాల కె.తిమ్మారెడ్డి, తుమ్మలపెంట ఉపసర్పంచ్ శివ శంకర్ రెడ్డి, బెలుం శింగ వరంలో గోపాల్ రెడ్డి, అబ్దుల్లాపురంలో కల్లుగీత కార్మికులకు గీత కార్మికుల పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత కార్మికుల సంఘం ఉపాధ్యక్షులు విజయశేఖర్ గౌడ్ అలియాస్ కొండయ్య గౌడ్, బందర్ల పల్లెలో శివరామిరెడ్డి, అబ్దుల్లాపురం ఎస్‌వి నారాయణరెడ్డి, గోరివిమానిపల్లె వైసీపీ నాయకులు బివి జగన్, సర్పంచ్ రామాంజనేయులు, వాలంటీర్లతో పాటు వైసిపి నాయకులు పింఛన్లు పంపిణీ చేశారు.

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

శిరివెళ్ల : మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ కాలనీలో సిఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి జిల్లా బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి మంగలి బాల వెంకటరమణ ఆధ్వర్యంలో వైయస్సార్ పెన్షన్ కానుక తీసుకుంటున్న లబ్ధిదారులు ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత పాదయాత్రలో చెప్పిన విధంగా సిఎం గారు వైఎస్ఆర్ పెన్షన్ కానుక 3000 ఇస్తానని హామీ ఇచ్చి ఈరోజు 2,750 పెంచి ఇచ్చినమాట నిలబెట్టుకున్నారని చెప్పారు. రమణ మాట్లాడుతూ రాష్ట్రం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా మొక్కవోని ధైర్యంతో అవ్వతాతల సంక్షేమానికి కట్టుబడి ఉన్న సిఎం జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో వాలంటీర్ ప్రియాంక, రామకృష్ణ చారి, కారాల గఫూర్, చావిడి శేషమ్మ, మందుల సుబ్బమ్మ, మందుల అనువాయమ్మ, వెలగటూరి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన పింఛన్లు పంపిణీ

ఉయ్యాలవాడ : ఉయ్యాలవాడ మండలం తుడుముల దిన్నె గ్రామ సచివాలయం పరిధిలోని తుడుముల దిన్నె, గోవిందపల్లె గ్రామాల్లో నూతన సంవత్సర, పింఛన్ల పండగ వాతావరణం నెలకొంది. మండల అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది సూచనతో తుడుముల దిన్నె, గోవింద పల్లె గ్రామాల్లో వాలంటీర్లు తెల్లవారు జాము నుండే పింఛన్లు పంపిణీ ప్రారంభించారు. తుడుముల దిన్నెలో గ్రామ పెద్దలు సింగి రెడ్డి దస్తగిరి రెడ్డి, పేరెడ్డి సుబ్బారెడ్డి, ఈశ్వరయ్య, కన్వీనర్లు ఉప్పర శ్రీనివాసులు, అంబటి రమణయ్య తదితరులు పింఛనుదారులకు వాలంటీర్ల సహాయంతో పింఛను పంపిణీ చేశారు. గోవింద పల్లెలో గ్రామ పెద్దలు చామల లక్ష్మి దేవి, తుమ్మలూరు దస్తగిరి రెడ్డి పింఛను పంపిణీ చేశారు.

చింతలాయపల్లెలో పింఛను పంపిణీ చేస్తున్న వైసిపి నాయకులు

శిరివెళ్లలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

పింఛను పంపిణీ చేస్తున్న వైసిపి నాయకులు

ప్రతి ఒక్కరిలో మార్పు రావాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-పాములపాడు

మంచి మనసుతో ప్రతి ఒక్కరిలో మార్పు రావాలని, ప్రజలు దినదిన అభివృద్ధి చెందాలని ఆత్మకూరు ఆర్‌డిఒ దాసు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జెరూసలెం శాలలో నూతన సంవత్సర వేడుకలు, ప్రార్థనలు నిర్వహించారు. జెరూసలెంశాలకు ఆర్‌డిఒ మరియు దాసు విచ్చేసి మాట్లాడారు. ఆత్మకూరు డివిజన్లో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. జెరూసలెం మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు బ్రదర్ శాంసన్, ఎప్రా దైవ సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అరుణ, ఆర్ఐ సిసి జగదీష్, సంఘ పెద్దలు, క్రైస్తవులు పాల్గొన్నారు. అనంతరం వారందరికీ ఆశీర్వాద భోజన కార్యక్రమం నిర్వహించారు. **బేతంచర్ల :** నూతన సంవత్సరంలో అందరూ క్షేమంగా ఉండాలని ఎరుపలేమ ప్రార్థన మందిరం సంఘ కాపరి దైవ సేవకులు పాస్టర్ కుమార్ అన్నారు. ప్రార్థన మందిరంలో ప్రజల ఉద్దేశించి వాక్య బోధనలు చేశారు. సంఘ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** ఏసుక్రీస్తు జన్మదిన పురస్కరించుకొని ఎనిమిదవ రోజున ఏసుక్రీస్తు సున్నతి కార్యక్రమాన్ని మండలంలోని ఆయా చర్చిలలో సున్నతి కార్యక్రమాన్ని ఘనంగా చర్చి ఫాదర్ రెవరెండ్ సంపత్ కుమార్ ఘనంగా నిర్వహించారు. అలాగే నూతన సంవత్సరాన్ని కూడా ఘనంగా నిర్వహించారు.

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

నంద్యాల అర్బన్ : వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని వికలాంగుల ఆదరణ సేవా సమితి వ్యవస్థాపకులు జబ్బారి మరియదాసు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఆదివారం నంద్యాల జిల్లా సబ్ కలెక్టర్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వికలాంగులకు నంద్యాల జిల్లాలో ఇండ్ల స్థలాలు కేటాయించాలని, వికలాంగుల హాస్టల్ నిర్మించాలని కోరారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శివమ్మ, నంద్యాల జిల్లా అధ్యక్షులు జబారమ్మ, ఉపాధ్యక్షురాలు చిరంజీవి సెక్రెటరీ సురేంద్ర, రుద్రవరం మండల అధ్యక్షురాలు మరియమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్‌డిఒకు బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా మెడికల్ సూపరింటెండెంట్ జ్యోత్స్నకు శుభాకాంక్షలు తెలుపుతూ పూలమాలతో సత్కరించారు. అలాగే జిల్లా ఎస్‌పిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

బంజారాల హక్కుల సాధనకు పోరాటం

ప్రజాశక్తి - బనగానపల్లె

బంజారా హక్కుల సాధన కోసం రాజీ లేని పోరాటం చేస్తామని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వెంకటరమణ నాయక్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని రాళ్ల కొత్తూరు తండాకు విచ్చేసిన వెంకట రమణ నాయక్‌కు తండా ప్రజలు ఘన స్వాగతం పలికారు. నూతనంగా ఎన్నికైన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ నాయక్‌ను సుగాలీలు ఘనంగా సన్మానించారు. అనంతరం బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్, మరియమ్మ గుడిలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బంజారా జాతి శ్రేయస్సు కోసం శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బంజారా సేవా సంఘం రాముడు నాయక్, జరుపుల కృష్ణుడు నాయక్, మాజీ సర్పంచి తిరుపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటరమణ నాయకుడు సన్మానిస్తున్న సుగాలీలు

నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక ప్రజాశక్తి

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐ శ్రీరాములు, ఎస్ఐ రాకేష్, వైసిపి నాయకులు

ప్రజాశక్తి - ప్యాపిలి

ప్రజాశక్తి దినపత్రిక విలువలకు కట్టుబడి ముందుకు సాగుతుందని, అవినీతికి తావు లేకుండా, నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక అని జెడ్పిటిసి శ్రీరామరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర రెడ్డి, డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణ మూర్తి, ఉప సర్పంచ్ భువనేశ్వర్ రెడ్డి, వైసిపి జిల్లా యువజన నాయకుడు బోరా మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయంలో ప్రజాశక్తి క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. అలగే సిఐ శ్రీరాములు, ఎస్ఐ రాకేష్‌లు ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పోదొడ్డి కృష్ణమూర్తి, సుబ్బారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యేఆర్థర్

నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే ఆర్థర్ ప్రజాశక్తి క్యాలెండర్-2023ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీసే పత్రికని అన్నారు. ప్రత్యేకంగా పలు ప్రాంతాల ప్రదేశాలను క్యాలెండర్‌లో పొందుపరిచి చూపించడం బాగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రజాశక్తి విలేకరి స్వామన్న, కౌన్సిలర్ ధర్మారెడ్డి, మద్దూర్

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్

హరిసర్వోత్తమ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

డోన్ : డోన్ పట్టణంలోని టిడిపి నియోజకవర్గ అభ్యర్థి స్వగృహ ఆవరణంలో ప్రజాశక్తి 2023 క్యాలెండర్, డైరీని టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, నియోజకవర్గ యువ నాయకులు ధర్మవరం గౌతంరెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాశక్తి ప్రజలకు మరింత చేరువై మరిన్ని మంచి వార్తలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజల పక్షాన నిరంతరం వార్తలను అందిస్తూ చైతన్య పరుస్తుందని అన్నారు. ఈ ఏడాది ప్రజాశక్తి పాఠకులకి విస్తారంగా చేరువ కావాలన్నారు. కార్యక్రమంలో ప్రజాశక్తి డోన్ విలేకరి గోపికృష్ణ, యశ్వంత్, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబిరెడ్డిపల్లె గోవిందు, సీనియర్ టిడిపి నాయకులు తిమ్మయ్య యాదవ్, టిడిపి నాయకులు లక్ష్మీరెడ్డి కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి కోర్టు క్యాలెండర్ ఆవిష్కరణ

డోన్ పట్టణంలోని కృష్ణానగర్‌లోని జడ్జి స్వగృహ ఆవరణంలో ప్రజాశక్తి-2023 నూతన సంవత్సర కోర్టు క్యాలెండర్‌ను డోన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పఠాన్ సియాజ్ ఖాన్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాస్తవాల పత్రిక ప్రజాశక్తి అన్నారు. ప్రజాశక్తి సిబ్బందికి, యాజమాన్యానికి, విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాశక్తి మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రజాశక్తి డోన్ విలేకరి డి.గోపికృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రేగటి.రాజశేఖర్ రెడ్డి, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ బి బాలరంగడు, న్యాయవాదులు ఎం.గోపాల్ రెడ్డి, కోట్ల యోగానంద రెడ్డి, ఇ.మధుసూదన్ రెడ్డి, శేగు సుదర్శన్ రావు, మధుసూదన్ గౌడ్, కోట్ల సత్యనారాయణరెడ్డి, మనోహర్, ఎస్.జబివుల్లా, ఎస్.నజీర్ అహ్మద్, కోట్ల రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి కోర్టు క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పఠాన్ సియాజ్ ఖాన్

ప్రజాశక్తి క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న ధర్మవరం సుబ్బారెడ్డి, ధర్మవరం గౌతంరెడ్డి

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

- యుటిఎఫ్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన శాసనమండలి విప్ గంగుల

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని శాసనమండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని వైకాపా కార్యాలయంలో మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి యుటీఎఫ్ క్యాలెండర్, డైరీ, పదవ తరగతి మోడల్ పేపర్లను ఆవిష్కరించారు. అనంతరం ఉపాధ్యాయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఐజయ్య, కిషోర్, రాఘవరెడ్డి, కుల్లాయి స్వామి, వెంకటేశ్వర్లు, రహీం, శ్రీధర్, సుధాకర్ రెడ్డి, శంకర్, శ్రీను, సురేంద్ర, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

జెవివి క్యాలెండర్ ఆవిష్కరణ

నంద్యాల కలెక్టరేట్ : జన విజ్ఞాన వేదిక క్యాలెండర్‌ను డిఇఒ కార్యాలయంలో అనురాధ జెవివి జిల్లా అధ్యక్షులు వైద్యులు నాగరాజు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు టి.మరియాదాసు, గోపాల్‌లతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు జాకీర్ హుస్సేన్ చిన్నయ్య, రామరాజు, శ్రీకాంత్, యుటిఎఫ్ నాయకులు పివి ప్రసాద్, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

డోన్ : డోన్ పట్టణంలోని కౌన్సిలర్ టిఇ.దినేష్ గౌడ్ ఎస్‌టియు క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఉపాధ్యాయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు ఇక్బాల్, షణ్ముర్తి, రమణ, శివప్రసాద్, శ్రీనివాసులు, రామదాసు, షేక్ హుసేన్, భాస్కర్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

రుద్రవరం : రెండు మోటార్ సైకిళ్ల ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల మేరకు అప్పనపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు రుద్రవరం వైపు తన పొలం పనుల నిమిత్తం వెళుతుండగా పెద్ద కంబలూరు గ్రామానికి చెందిన నిఖిల్ రుద్రవరం వైపు నుంచి అప్పనపల్లి వైపు మద్యం మత్తులో అతి వేగంతో వెళుతున్న క్రమంలో తెలుగుగంగ ఉపకాలువ వద్ద మలుపు తిప్పుకుంటుండగా ఎదురుగా రాంగ్ రూటులో వచ్చి ఢీ కొట్టాడు. దీంతో అప్పనపల్లి వెంకటేశ్వర్లుకు తీవ్ర రక్త గాయాలయ్యాయి. 108 వాహనంలో రుద్రవరంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

సిఆర్‌పి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా కొండయ్య

చాగలమర్రి : చాగలమర్రి ఎమ్మార్సీలో సీఆర్పీగా విధులు నిర్వహిస్తున్న కొండయ్య జిల్లా క్లస్టర్స్ రీసోర్స్ పర్సన్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల సీఆర్పీ సంఘం రాష్ట్ర కన్వీనర్ సిజి వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన నూతన కార్యవర్గ ఎంపికలో కొండయ్యను జిల్లా ఉపాధ్యక్షులుగా ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.

'చిరుగాలి పలకరిస్తే' కవితా సంపుటి ఆవిష్కరణ

నంద్యాల : నంద్యాల పట్టణానికి చెందిన రచయిత కొప్పుల ప్రసాద్ రాసిన 'చిరుగాలి పలకరిస్తే' కవితా సంపుటి పుస్తకాన్ని హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని డాక్టర్ విడి. రాజగోపాల్‌కి అంకిత చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ డాక్టర్ కొలకలూరి ఇనాక్, కళారత్న బిక్కి కృష్ణ, ప్రముఖ సినీ గేయ రచయిత చంద్రబోస్, కృష్ణారెడ్డి, రిటైర్డు ఫారెస్ట్ ఆఫీసర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాలకు చెందిన వివిధ సాహితీ సంఘాల ప్రతినిధులు అన్నెం శ్రీనివాసరెడ్డి, నరేంద్ర, నీలకంఠమాచారి, కళారాధన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసమూర్తి, డాక్టర్ రవీంద్రనాథ్ తదితరులు

పుస్తకం ఆవిష్కరిస్తున్న కొలకలూరి ఇనాక్

ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

ప్రజాశక్తి కొలిమిగుండ్ల

మండలంలోని కనకాద్రిపల్లె గ్రామంలో గురు స్వాములు గౌడ్‌తోపాటు అయ్యప్ప మాలధారుల ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం ఆదివారం నిర్వహించారు. అయ్యప్ప స్వామిని పూలమాలతో అలంకరించి ప్రత్యేక అభిషేక, అర్చనలు చేసి గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప మాల ధారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దివంగత ఎమ్మెల్సీ చల్లాకు ఘన నివాళి

ప్రజాశక్తి - అవుకు

రాజకీయ సీనియర్ నాయకులు, దివంగత ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి ద్వితీయ వర్ధంతి వేడుకలు అవుకు పట్టణంలోని చల్ల ఫామ్ హౌస్‌లో ఆదివారం నిర్వహించారు. చల్ల ఫామ్ హౌస్‌లో ఆయన సమాధి వద్ద విగ్రహాన్ని దివంగత చల్లా రామకృష్ణారెడ్డి సతీమణి చల్ల శ్రీదేవి ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులందరూ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

చల్లా రామకృష్ణారెడ్డి విగ్రహం

దివంగత ఎమ్మెల్సీ చల్లా రామకష్ణారెడ్డి సమాధి నివాళ్లులర్పిస్తున్న దృశ్యం

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్‌కుమార్ శుభాకాంక్షలు

- జిల్లా అధికారుల కార్యాలయాలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ ఇండ్ల వద్ద నూతన సంవత్సర వేడుకల సందడి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టర్

నంద్యాల జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులతో పాటు పలువురు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని ప్రముఖుల కు పలువురు అభిమానులు శ్రేయోభిలాషులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎన్జీవోస్ కాలనీలోని ఈ నరసింహయ్య భవన్ సిపిఎం కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్‌ను, సిఐటియు నాయకులు తోట మద్దులు, కే మహమ్మద్ గౌస్, శ్రీనివాసు మూర్తిలను పలువురు కార్యకర్తలు వివిధ అమాలి యూనియన్ నాయకులు, మున్సిపల్ కార్మికులు తదితరులు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిని ఆయన నివాసం వద్ద కార్యకర్తలు అభిమానులు, పార్టీ శ్రేణులతో కోలాహలంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఎమ్మెల్సీ ఈసాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, డిఎస్‌పి మహేశ్వర్ రెడ్డి, వైసిపి నాయకులు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆయన సతీమణి నాగిని రెడ్డిలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి భూమా బ్రహ్మానంద రెడ్డి నివాసం వద్ద, ఎమ్మెల్సీ ఎన్ ఎం డి ఫరూక్ నివాసం వద్దకు కార్యకర్తలు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా ఎస్‌పి రఘువీర్ రెడ్డికి జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆర్. రమణ, ఆర్ముడు రిజర్వుడ్ ఫోర్స్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, టౌన్ మున్సిపల్ కమిషనర్‌లు శుభాకాంక్షలు తెలిపారు. బొమ్మలసత్రం వద్ద వైసిపి కార్యాలయంలో కేంద్ర కార్య నిర్వాహక మండలి సభ్యులు మలికిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి భారీ సంఖ్యలో నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. **ఆత్మకూర్ :** స్థానిక వైఎస్‌ఆర్సిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి ప్రజలు, ప్రభుత్వ అధికారులు, వైఎస్‌ఆర్సిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకొని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టిడిపి కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి ప్రజలు, ప్రభుత్వ అధికారులు, టిడిపి కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. సిపిఎం కార్యాలయం వద్ద కేకును పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏసురత్నం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్ కట్ చేసి కార్యకర్తలకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారూప్ ఆసియా, ఎంపీపీ నల్లకాల తిరుపాలమ్మ, బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఏ రషీద్ తమ కార్యాలయంలో ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలోని కౌన్సిలర్ విజయ చౌదరి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పువ్వాడ భాస్కర్, ప్రభుత్వ అధికారులు తమ కార్యాలయం ఉండి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. **డోన్ :** టిడిపి డోన్ నియోజకవర్గం అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, నియోజకవర్గ యువ నాయకులు ధర్మవరం గౌతంరెడ్డిలు కేక్ కట్ చేశారు. నియోజకవర్గంలోని డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి ధర్మవరం సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. **బండి ఆత్మకూర్ :** నంద్యాల జిల్లా కేంద్రంలో సీనియర్ రాజకీయ నాయకుడు, ప్రజా సేవకుడు గోపవరం సాయినాథ్ రెడ్డిని బుడగ జంగాల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు తాడికొండ బుగ్గ రాముడు తన అనుచరులతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బుడగ జంగాల నాయకులు తాటికొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు :** పాములపాడు మండలంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు తహశీల్దార్ రత్న రాధిక, ఎంపీడీవో సుమిత్రమ్మ, సిబ్బందితో కలిసి నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్‌కు బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు, వైసిపి మండల, గ్రామాల నాయకులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎస్సై అశోక్‌ను పలువురు నాయకులు, ప్రజలు, వివిధ సంఘాల నాయకులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐ అశోక్ మండల నాయకులకు, మండల ప్రజలకు, పత్రికా విలేకరులకు, ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. **కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్లలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి కేకు కట్ చేశారు. వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువు రెడ్డి, నాయకులు పేరం సత్య నారాయణరెడ్డి, నందకిషోర్ రెడ్డి, ఆదిరెడ్డి, హనుమంత, సింగల్ విండో అధ్యక్షులు ఎం ఈశ్వర్ రెడ్డి, పేరం రామ్ శంకర్ రెడ్డి, కమ్మవారిపల్లె మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు, ఆర్.శ్రీనివాసులు, పులి ప్రకాష్ రెడ్డి, కలవటాల తిమ్మారెడ్డి, తుమ్మలపెంట తోట మల్లేశ్వర రెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు లాయర్ మహేశ్వర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఎస్వీ కృష్ణారెడ్డి, ఈశ్వరయ్య, నందిపాడు సర్పంచ్ గురువిరెడ్డి, మొలక ఉసేని, రామసుబ్బయ్య, మొలక రాజారెడ్డి, జయ నాయక్, వెంకటేశ్వర రెడ్డి, ఎంపీడీవో సుబ్బరాజు, ఆర్డబ్ల్యుయస్ ఏఈ సుబ్రహ్మణ్యం, అధికారులు, ఎస్ఐ రమేష్ రెడ్డిని, వివిధ గ్రామాల నాయకులు చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. **బనగానపల్లె :** వైసీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. యాగంటి దేవస్థానం చైర్మన్ తోటా బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో మీరాపురం గ్రామ ప్రజలు, నాయకులు, వైసిపి నాయకులు బండి బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో యాగంటి పల్లె గ్రామానికి చెందిన నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి కాటసాని తిరుపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉండడంతో పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు చప్పగా సాగాయి. పలుకూరు గ్రామంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డికి గ్రామ ప్రజలు, నాయకులు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. **పగిడ్యాల :** పగిడ్యాల మండలంలోని లక్ష్మాపురం గ్రామ టిడిపి నంద్యాల జిల్లా తెలుగు యువత నాయకులు మద్దిలేటిగౌడ్, 6వ వార్డు నంబర్ ఉశేనాలం, నాయకులు షమీన్(సిఎం), కుమ్మరి గోవిందు, ప్రాతకోట నాయకులు నాగశేషయ్య, మండల కన్వీనర్ పలుచాని మహేశ్వరరెడ్డి తదితరులు అల్లూరు గ్రామంలోని టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి, మాండ్ర ఉమాదేవి దంపతులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కర్నూలులో ఉన్న టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గౌరు చరితలను కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. **చాగలమర్రి :** చాగలమర్రిలో ప్రజలు ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి నుండి బాణాసంచా కాలుస్తూ పాత సంవత్సరానికి వీడుకోలు పలికి 2023 కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు , మాజీ సర్పంచ్ అన్సర్ భాష ఇంటి వద్ద తెలుగుదేశం నాయకుల, కార్యకర్తల అభిమానుల సందడి కనిపించింది. ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అన్సర్ భాషను పూలమాలలతో సత్కరించి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్‌ను, ఆయన తనయుడు చాగలమర్రి ఉపసర్పంచ్ షేక్ సోహెల్‌ను ఆ పార్టీ కార్యకర్తలు అభిమానులు, ప్రజలు పూల మాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే చాగలమర్రిలో మండలాధ్యక్షుడు వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్ రెడ్డిలకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. **ఆళ్లగడ్డ :** ఆళ్లగడ్డలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని ప్రజాప్రతినిధుల గృహాలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కిక్కిరిశాయి. **ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కార్యాలయం వద్ద :** శాసన మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల నానిలకు బొకేలు ఇచ్చి, పూలమాలతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, కౌన్సిలర్ గొట్లురు సుధాకర్ రెడ్డి, వైకాపా నాయకులు షేక్ బాబూలాల్, నాయబ్ రసూల్, ఆజాద్, అబ్దుల్ సలాం తదితరులు పాల్గొన్నారు. **మాజీ మంత్రి భూమా అఖిలప్రియ స్వగృహంలో :** మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిలకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బొకేలు ఇచ్చి పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు అన్సర్ భాష, కౌన్సిలర్ హుస్సేన్ భాష, రాము యాదవ్, చాంద్ బాషా నన్నేబై గారి జిలాని, గూడూరు సంజీవ రాయుడు తదితరులు పాల్గొన్నారు. **భూమా కిషోర్ రెడ్డి కార్యాలయంలో :** బిజెపి తాలూకా బాధ్యులు కిషోర్ రెడ్డికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు వేసి బొకేలతో శుభాకాంక్షలు తెలిపారు. **ఎస్వి జగన్మోహన్ రెడ్డి కార్యాలయంలో :** నంద్యాల పాల డైరీ చైర్మన్ ఎస్ వి జగన్మోహన్ రెడ్డికి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తరలి వచ్చి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. **కాటన్ బోర్డ్ మాజీ డైరెక్టర్ కార్యాలయంలో :** కాటన్ బోర్డ్ మాజీ డైరెక్టర్ చింతకుంట శ్రీనివాసరెడ్డి (వాసు) కార్యాలయంలో ఆయనను కలిసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. **ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి కార్యాలయంలో :** వైసిపి సీనియర్ నాయకులు ఇరిగెల సూర్యనారాయణ రెడ్డికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. **రుద్రవరం :** రుద్రవరంలో ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రాజకీయ నాయకుల ఇండ్ల వద్ద సంబరాలు వైభవంగా జరుపుకున్నారు. ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డికి చిన్న కంబలూరు ,శ్రీరంగాపురం గ్రామాల నాయకులు గజ పూలమాలలతో సన్మానించారు.

ఉయ్యాలవాడ : మండలంలోని అల్లూరు, బోడెమ్మనూరు, పెద్దయమనూరు, మాయలూరు, కొండపల్లి, ఆర్ పాంపల్లి తదితర గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో రాజకీయ నాయకులకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. **శిరివెళ్ల :** శిరివెళ్ల మండలానికి చెందిన వైసిపి ప్రజాప్రతినిధులు నూతన సంవత్సరం సందర్భంగా తమ సేవా భావాన్ని చాటుకున్నారు. విద్యార్థుల చదువు కోసం ఉపయోగ పడే పాఠశాల నోటుబుక్స్, ఇతర పుస్తకాలను, పెన్నులను, జామెంట్రీ, బాక్సులను అందజేశారు. ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డిలకు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాయక్ దిల్షాద్ ముజఫర్ హుస్సేన్, శిరివెళ్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాయక్ మహమ్మద్ వసింలు తమ కార్యకర్తలతో భారీ సంఖ్యలో తరలి వెళ్లి నోట్ బుక్స్‌ను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎస్‌పికి పూలకుండీ అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న కమిషనర్

మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న కార్యకర్తలు

ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేకు స్కూల్ నోట్ బుక్స్ అందజేసిన జడ్పీ వైస్ చైర్మన్, ఎంపిపి

బండిఆత్మకూరు : గోపవరం సాయినాథరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న బుగ్గ రాముడు

జడ్పీ చైర్మన్‌కు పూలమాల వేస్తున్న వైసిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి

గౌరు దంపతులను కలిసిన లక్ష్మాపురం టిడిపి నాయకులు

నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పాములపాడు మండల అధికారులు, నాయకులు

కాటసాని తిరుపాల్ రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు, కార్యకర్తలు

మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల నానినీ పూలమాలతో సన్మానిస్తున్న దృశ్యం

అఖిల ప్రియకు పూల బొకే ఇస్తున్న మాజీ జెడ్పిటిసి చాంద్ బాషా